సాక్షి 24|7

విశాఖ సిటీ

ఆదివారం 13-8-2017



-వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో...

సూపర్ షో

- సాక్షి ఆటో షోకు విశేష స్పందన
- ఒకేచోట కొలువుదీరిన సంస్థలు
- రుణ సౌకర్యానికి అందుబాటులో బ్యాంకులు



ఆటో షోను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, బైక్‌ను టెస్ట్ రైడ్ చేస్తున్న మహిళా కస్టమర్

పోలీసులకు పురస్కారాలు

-5లో



జలమయమైన వన్‌టౌన్ లక్ష్మీటాకీస్ రోడ్డు

ముసురేసింది

- మధ్యాహ్నం కుమ్మేసిన భారీ వర్షం
- పల్లపు ప్రాంతాలు జలమయం

20లో

యువోత్సాహం

అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శనివారం వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పలు సాంస్కృతిక ప్రదర్శనలతో యువత ఆకట్టుకున్నారు.



కుండపై నృత్యం చేస్తున్న యువతి

13లో

నగరం ఊరెళ్లింది

వరుస సెలవులు | జోరుగా పెళ్లిళ్లు


పెద్ద సంఖ్యలో పెళ్లి ముహూర్తాలు.. వాటికి తోడు నాలుగు రోజులు వరుస సెలవులు.. కలిసివచ్చిన ఈ అవకాశం నగర జీవులను సొంతూరి బాట పట్టించింది. ఫలితంగా రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. అదే అదనుగా ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు చార్జీలు పెంచేశారు. చాలామంది రైళ్లలో రిజర్వేషన్లు దొరక్క బస్సులనే ఆశ్రయిస్తున్నారు.

-3లో



కిటకిటలాడుతున్న విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్


పోహా భలే బాగుంది..


మసాలా పోహా

పదికాలాలు పదిలంగా..
సాక్షి హెల్దీ కిచెన్


మాట్లాడుతున్న సాక్షి బీఎం రేవతి కుమారి


వంటలు చేస్తున్న చెఫ్


పాస్తా విత్ వెజ్ ఇన్ రెడ్ సాస్


సాండ్‌విచ్ కబాబ్

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): ఆధునిక కాలంలో ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ఎంతో ప్రాధాన్యం పెరిగింది. రోగనిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు పోషకాహారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందులో భాగంగా తక్కువ నూనెతో ఎక్కువ పోషకాలుండే ఆహారం కోసం అన్వేషిస్తున్నారు. వీరి ఆకాంక్షకు, అభిరుచికి అనుగుణంగా కొత్తకొత్త రెసిపీలను వీరి ముంగిటకు తీసుకొచ్చింది సాక్షి హెల్దీ కిచెన్. విశాఖవాసులకు అద్భుతమైన, ఆరోగ్యకరమైన వంటల రుచి చూపింది. అక్కయ్యపాలెంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మేడపై గల జయలక్ష్మి ఫంక్షన్ హాల్లో శనివారం "సాక్షి మీడియా గ్రూప్-సాక్షి మైత్రి మహిళ, ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్" సంయుక్తంగా "సాక్షి హెల్దీ కిచెన్స్" పేరుతో ఉచిత వంటల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ శిక్షణకు విశాఖ నగరం నుంచే కాక పెందుర్తి, గాజువాక, అనకాపల్లి, ఆరిలోవ ప్రాంతాల నుంచి ఎందరో మహిళలు ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సాక్షి విశాఖపట్నం యూనిట్ బ్రాంచ్ మేనేజర్ కె.రేవతి కుమారి ప్రారంభించారు. సీనియర్ కన్సల్టెన్సీ మై3 యూట్యూబ్ చానల్ ఫుడ్ అండ్ ట్రావెల్‌కు చెందిన ప్రముఖ చెఫ్ బళ్ల చిన్నంరాజు తయారుచేసిన వంటలు మహిళలను ఆకట్టుకున్నాయి. తక్కువ నూనెతో రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటలు ఎలా తయారు చేసుకోవాలో ఆయన వివరించారు. హెర్బల్ లెమనాడ్, సాండ్విచ్ కబాబ్, మసాలా పోహా, టెండర్ కోకోనట్ పులావ్, పాస్తా విత్ వెజ్ ఇన్ రెడ్ సాస్ మొదలైన వంటకాలను కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు ఆయన తయారు చేసి, రుచి చూపించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వంటింటి చిట్కాలు తెలియజేసి బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి ఫ్రీడమ్ రైస్‌బ్రాన్ ఆయిల్ కంపెనీ వారు బహుమతులు బహూకరించారు. వైజాగ్ ఫ్రీడమ్ ఆయిల్ ట్రేడర్ శ్రీధరాల జోగారావు, ఫ్రీడమ్ ఆయిల్ వైజాగ్ ఎగ్జిక్యూటివ్ వి.శ్రీనివాస రావు పాల్గొన్నారు.

కొత్త వంటలు నేర్చుకున్నా



నేను కొత్తవలస నుంచి ఈ కార్యక్రమానికి వచ్చాను. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ఇదే మొదటి సారి. కార్యక్రమం చాలా బాగుంది. అంతదూరం నుంచి వచ్చినందుకు చాలా కొత్త వంటలు, చిట్కాలు నేర్చుకున్నాను. మామూలుగా పాల్గొనడానికి వచ్చిన నేను లక్కీడ్రాలో విజేతనవడం మరింత ఆనందంగా ఉంది.

– పి.సౌజన్య, గృహిణి, కొత్తవలస

తయారీ విధానం ఇవ్వడం బాగుంది



కార్యక్రమం బాగా ఆకట్టుకుంది. కొత్తగా నేర్చుకున్న ప్రతీ విషయం మనం పెన్నుతో రాసుకుంటాం. కానీ ఇలా రాసుకోవలసిన అవసరం లేకుండా ఇక్కడ తయారుచేసిన వంటల తయారీ విధానం కూడా ఇవ్వడం బాగుంది. మూడు సంవత్సరాలుగా ఫ్రీడమ్ ఆయిల్ వాడుతున్నాం. ఆయిల్ కూడా బాగుంటుంది.

– సి.హెచ్.విన్నీ, టీచర్, తాటిచెట్లపాలెం, విశాఖ సిటీ


బహుమతులు అందుకున్న మహిళలు

డయాబెటిస్ రోగులకు ఉపయోగకరం



ఇక్కడ నేర్చుకున్న వంటలు ఆరోగ్యకరంగా ఉన్నాయి. రైస్‌బ్రాన్ ఆయిల్ వంటలు డయాబెటిస్ రోగులకు ఎంతో మంచిది. ఈ ఆయిల్ తక్కువ ఉపయోగించినా ఎక్కువ రుచిగా ఎలా వండవచ్చో నేర్పారు. అంతదూరం నుంచి వచ్చినందుకు చాలా విషయాలు నేర్చుకున్నాను.

– కొణతాల మహాలక్ష్మి, గృహిణి, అనకాపల్లి

మంచి ఆదరణ లభిస్తోంది



ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన సాక్షి మీడియా గ్రూప్, ఫ్రీడమ్ గ్రూప్‌కి ధన్యవాదాలు. ఇటువంటి కార్యక్రమాలు మంచి ఆదరణ పొందుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఏర్పాటు చేయాలి.

– బళ్ల చిన్నంరాజు,
టేక్ హోం చెఫ్, కుకరీ క్లాసెస్ ఎట్ యువర్ హోమ్



మన్యం టమాటా వచ్చేసింది..

ధరలు అందుబాటులోకి వచ్చే అవకాశం

హుకుంపేట : మన్యంలో టమాట పంట దిగుబడులు ప్రారంభమయ్యాయి. ఇటీవల టమాట ధర మార్కెట్‌లో అధికంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కిలో రూ.100తో రిటైల్ అమ్మకాలు జరిగాయి. ఆ సమయంలో గిరిజన రైతులు సాగుచేసిన టమాట పంట దిగుబడికి రాలేదు. ఏజెన్సీ వాసులు కూడా మైదాన ప్రాంతాల నుంచి దిగుమతి అయిన టమాటపైనే ఆధారపడ్డారు. మన్యం టమాట దిగుబడులు ప్రారంభమవ్వడంతో వ్యాపారులు శనివారం వారపుసంతలో పోటాపోటీగానే కొనుగోలు చేశారు. పలు ప్రాంతాల నుంచి గిరిజన రైతులు తాము సాగుచేసిన టమాటను బుట్టలతో అమ్మకాలు జరిపారు. 20కిలోల టమాట బుట్టను రూ.800 ధరతో వ్యాపారులు కొనుగోలు చేశారు. సంతలో ఉదయం 10 గంటలకే టమాటా వ్యాపారం ముగిసింది. వచ్చే వారం నుంచి టమాట అమ్మకాలు భారీగా జరుగుతాయి. దీంతో ధరలు కూడా తగ్గే పరిస్థితులు ఉన్నాయి.

17 నుంచి నార్త్ జోన్ దివ్యాంగుల క్రికెట్ పోటీలు

అనకాపల్లి: ఆంధ్ర రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో గాజువాక విశాఖ ఉక్కు క్రీడా మైదానంలో నార్త్ జోన్ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంటు నిర్వహించనున్నారు. ఈ పోటీలు ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు జరుగుతాయని సంఘం కార్యదర్శి మధుసూధన్ నాయక్ తెలిపారు. విశాఖపట్నం మున్సిపల్ మైదానంలో 14వ తేదీన జట్లను ఎంపిక చేస్తామన్నారు. తూర్పు గోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు విశాఖ కో–ఆర్డినేటర్ గొర్లె శివను 8184822110 నందు సంప్రదించాలని సూచించారు.

న్యాయమూర్తుల పరీక్షలకు శిక్షణ

విశాఖ లీగల్ : విశాఖ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శనివారం న్యాయమూర్తుల (జూనియర్ సివిల్ జడ్జి) పరీక్షలకు హాజరయ్యే యువ న్యాయవాదులకు శిక్షణ ఇచ్చి నమూనా పరీక్ష నిర్వహించారు. న్యాయవాదులందరూ పరీక్షలో ఉత్తీర్ణత సాధించే విధంగా మెటీరియల్, తగిన తర్ఫీదు ఇవ్వడానికి కృషిచేస్తున్నట్లు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల జగదీశ్వరరావు తెలిపారు. 35 మంది ఈ శిక్షణ పొందారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ, పివీఎస్ఎస్ రవీంద్రనాథ్, సూరపునేని రాజాలక్ష్మణ్, కోశాధికారి బలగ సత్యం పాల్గొన్నారు.

నగరం ఊరెళ్లింది

- నాలుగు రోజుల సెలవులతో సొంతూళ్లకు పయనం
- పర్యాటకులతో కిటకిట
- బోసిపోయిన కార్యాలయాలు

విశాఖ సిటీ : ఆగస్టులో సెలవుల బొనాంజా రావడంతో నగరం ఊరెళ్లిపోయింది. రెండో శనివారం, ఆదివారం, కృష్ణాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవం ఇలా వరుసగా.. నాలుగు రోజుల పాటు సెలవు దినాలు కావడంతో చాలా మంది సొంతూళ్లకు పయనమయ్యారు. అధికారులు, ఉద్యోగులు లేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు బోసిపోతున్నాయి. మరోవైపు వరుస సెలవుల కారణంగా నగదు లావాదేవీలకు ఆటంకం కలగకుండా బ్యాంకులు చర్యలు తీసుకున్నాయి. పర్యాటకుల తాకిడితో సందర్శనాస్థలాలు కిటకిటలాడుతున్నాయి.

సొంతూళ్లకు, విహారయాత్రలకు పయనం

వరుస సెలవులతో ఉద్యోగులు, అధికారులు సందర్శకులతో కిటకిటలాడే ప్రభుత్వ కార్యాలయాలు బోసిపోయాయి. ప్రభుత్వ ఉద్యోగులు కొంతమంది నాలుగు రోజులు సెలవులను కాస్తా వారం రోజులకు పొడిగించుకున్నారు. 15 వరకూ సెలవులు కాగా 16వ తేదీ పనిదినం, 17వ తేదీ పార్శీ నూతన సంవత్సరం (ఐచ్ఛిక సెలవు). దీంతో 16 పనిదినాన్ని సీఎల్ పెట్టుకొని ఆరు రోజులు సెలవు దినాల్ని ఎంజాయ్ చేసేందుకు విహార యాత్రలకు వెళ్లారు. కొందరు సొంతూళ్లకు పయనమయ్యారు.

60 శాతం ఏటీఎంల్లో పుష్కలంగా నగదు

సెలవులతో బ్యాంకులు మూతపడ్డాయి. నగదుకు ఇబ్బంది లేకుండా జిల్లాలోని 1164 ఏటీఎంల్లో 60 శాతానికి పైగా ఏటీఎంల్లో పుష్కలంగా నగదు నిల్వలు నింపినట్లు అధికారులు తెలిపారు.

పర్యాటక ప్రాంతాలు కిటకిట

నాలుగు రోజుల సెలవుల్ని విశాఖలో ఎంజాయ్ చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు రావడంతో సందర్శన ప్రాంతాలు కిటకిటలాడాయి. సింహాచలం, కైలాసగిరితో పాటు భీమిలి, ఆర్కే బీచ్, వుడా పార్క్, రుషికొండ, తొట్లకొండ, యారాడ బీచ్‌లు జనసంద్రాలుగా మారాయి. నాలుగు రోజుల పాటు సందర్శకుల తాకిడి పెరిగే అవకాశమున్నందున ఆర్టీసీ నగరంలోని ప్రధాన ప్రాంతాల నుంచి పర్యాటక స్థలాలకు ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఈ నెల 15 వరకూ ఈ బస్సులు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

రైళ్లకు పెరిగిన ప్రయాణికుల తాకిడి

తాటిచెట్లపాలెం: వరుస సెలవులతో ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. జన్మభూమి, సింహాద్రి, రత్నాచల్, తిరుమల, లింక్, విశాఖ, గోదావరి, నాందేడ్ ఎక్స్‌ప్రెస్.. ప్రధాన రైళ్లన్నీ ప్రయాణికుల రద్దీతో విశాఖపట్నం నుంచి బయలుదేరాయి.


రైల్వేస్టేషన్ బయట కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు


ప్లాట్‌ఫారం వద్ద ప్రయాణికుల రద్దీ


ప్రయాణికులతో కిటకిటలాడుతున్న రైల్వేస్టేషన్



శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ప్రయాణికులతో కిటకిటలాడుతున్న ద్వారకానగర్ బస్టాండ్

అధికారులంతా స్వగ్రామాలకు..

సాక్షి, విశాఖపట్నం : వరుస సెలవుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌తో సహా జిల్లా ఉన్నతాధికారులంతా స్వస్థలాలకు వెళ్తున్నారు. వుడా వీసీ బసంత్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్‌లు శనివారమే సొంత ఊళ్లకు బయల్దేరి వెళ్లారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ జి.సృజన ఆదివారం ఉదయం వ్యక్తిగత పనుల నిమిత్తం స్వస్థలాలకు వెళ్తుండగా.. పోలీస్ శాఖలో కూడా కీలక అధికారులు స్వస్థలాలకు వెళ్తున్నారు. దీంతో నాలుగు రోజుల పాటు పాలనా పగ్గాలు కింద స్థాయి అధికారులే నిర్వర్తించనున్నారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.



మిథునం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

ఏపీ మరబోట్ల సంఘం అధ్యక్షునిగా అప్పారావు



అప్పారావును అభినందిస్తున్న సంఘం సభ్యులు

పాతపోస్టాఫీసు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెకనైజ్డ్ ఫిషింగ్‌బోటు ఆపరేటర్ల అసోసియేషన్ అధ్యక్షునిగా పుక్కళ్ల చిన అప్పారావు (పి.సి.అప్పారావు)ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిషింగ్ హార్బర్లోని అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు అప్పారావును 13వ సారి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అప్పారావు మాట్లాడుతూ అసోసియేషన్ అధ్యక్షునిగా తన పదవీకాలం పూర్తయినా.. సభ్యులు మళ్లీ తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన బోటు యజమానుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. తన పదవీ కాలం మరో రెండు సంవత్సరాలు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మూగి రాముడు, జి.కుంజుమన్, వి.ఎల్లారావు, ఎస్.నరసింగరావు, జి.గరగయ్య తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహనకు బీచ్‌వాక్ నేడు

ఆరిలోవ(విశాఖ తూర్పు) : అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీచ్‌రోడ్డులో ఆదివారం ఉదయం 6గంటలకు బీచ్‌వాక్ ప్రారంభిస్తున్నట్లు అపోలో సీఈవో డాక్టర్ సందీప్ చత్రత్ తెలిపారు. ఈ నెల 13న ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా ఆయన శనివారం హెల్త్‌సిటీ అపోలోలో విలేకరులతో మాట్లాడారు. ఆ రోజు ఉదయం ఆర్కే బీచ్ కాళీమాత గుడి నుంచి వైఎంసీఏ వరకు జీవన్‌దాన్ సహకారంతో ఈ వాక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవయవదానంపై అపోహలు తొలగించుకోవాలన్నారు. బ్రెయిన్‌డెడ్ అయిన వారి అవయవాలను దానం చేయడానికి వారి బంధువులు ముందుకు రావాలని కోరారు.

సెన్సార్ బోర్డు సభ్యుడిగా నరవ

విశాఖ–కల్చరల్: ప్రతిష్టాత్మకమైన సీబీఎఫ్‌సీ (సెంట్రల్ బోర్డ్ ఫిల్మ్ కమిటీ) సభ్యుడిగా నగరానికి చెందిన విశాఖ ఫిల్మ్ సొసైటీ (వీఎఫ్‌సీ) వ్యవస్థాపకుడు నరవ ప్రకాశరావు నియమితులయ్యారు. కేంద్రప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. కమిటీ చైర్మన్‌గా ప్రముఖ కవి, పద్మశ్రీ ప్రసూన్ జోషి నియమితులు కావడంతో.. ఆయన నాయకత్వంలో సెన్సార్ బోర్డు కాలానికి అనుగుణంగా సంస్కరించాలని పలువురు ఆకాంక్షించారు.

నగరంలో నేడు

- ఉదయం 10 గంటలకు చైతన్య సమితి నేతృత్వంలో లీలా సౌజన్య ఫంక్షన్ హాల్లో కన్యాశుల్కం తొలి ప్రదర్శన 125 వసంతాల వేడుకలు
- ఉదయం 5 గంటల నుంచి సాగర్‌నగర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు
- సాయంత్రం 5 గంటలకు పరవస్తు పద్య పీఠం ఆధ్వర్యంలో ఆర్కేబీచ్ కాళీమాత గుడి వద్ద నుంచి తెలుగుతల్లి శోభాయాత్ర
- ఉదయం 6 గంటలకు ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయ్ పూలే ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ
- సాయంత్రం 6 గంటలకు విశాఖ రసజ్ఞవేదిక నేతృత్వంలో సిరిపురం సెలబ్రేషన్స్ హాల్లో డా.రాచకొండ నరసింహశర్మ పురస్కారం ప్రదానం

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	30,200
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	27,780
వెండి కిలో ధర	40,500

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	357.00
విజయనగరం	361.00
శ్రీకాకుళం	361.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





నేనేరాజు నేనే మంత్రి : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00, **జ్యోతి** : విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00,2.30, 6.15,9.30, **శ్రీరామా** : విశాఖపట్నం ఫోన్: 2552445, 11.00, 2.45, 6.15, 9.45, **శ్రీకన్య** విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30,**ఊర్వశి** : కంచరపాలెం, 10.45, 2.00, 5.35, 9.00 **సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,**

జయ జానకి నాయక : వీ మ్యాక్స్ స్క్రీన్–3, 11.30, 2.30, 6.30,10.00, **శరత్** విశాఖ పట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45, **శ్రీవెంకటేశ్వర** : విశాఖ పట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, **రమాదేవి** : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30,2.30, 6.30, 10.00, **కామేశ్వరి** : మద్దిలపాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, **శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1**(104 ఏరియా) ఫోన్: 2558658, 10.45 2.00, 5.35, 8.40. **సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,**

లై : **లీలామహల్**, విశాఖపట్నం, ఫోన్: 2562480, 11.00, 2.30, 6.30, 9.15, **వెంకటేశ్వర** : ఫోన్: 2565 566, 11.00, 2.30, 6.15, 9.30, **మెలోడి:** ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00,**కిన్నెర** : మద్దిలపాలెం: 6525600, 11.00, 2.30,6.15, 9.45, **గోకుల్**, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30,**శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2** : (104 ఏరియా) ఫోన్: 2558658, 11.00, 2.15, 6.00, 9.00,**సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,**

నక్షత్రం : వీ మ్యాక్స్ స్క్రీన్–1 ఫోన్: 6060999, 10.30, 1.45, 5.40, 8.45, **సంగం** : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15,

దర్శకుడు : వీమ్యాక్స్ స్క్రీన్–2, 11.15, 2.30, 6.15, 10.00

ఫిదా : జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00,**సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,**

వాసుకి : పరమేశ్వరి : కంచర పాలెం 10.30, 1.45, 5.40, 8.45,

తిరుమల సమాచారం



- తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు– ఖాళీ లేవు
- రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

- సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
- వసంతోత్సవం– ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం– ఖాళీ లేవు

వాతావరణం

సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బిహార్ సరిహద్దు ప్రాంతాలు, తూర్పు ఉత్తరప్రదేశ్ పర్వత ప్రాంతాలు, అస్సాం, మేఘాలయాలల్లో తీవ్రస్థాయిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. జార్ఖండ్, మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, కొంకణ్ గోవాలల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

33.4/26.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.9	27.7
కోల్‌కతా	30.0	27.4
బెంగళూరు	27.6	20.5
ముంబై	31.7	25.1
చెన్నై	35.4	23.9

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.3/26.5	వరంగల్	32.1/25.5
చిత్తూరు	35.2/25.0	అనంతపురం	32.1/23.6
తిరుపతి	35.2/25.0	మహబూబ్‌నగర్	32.1/23.5
గుంటూరు	34.4/26.2	మెదక్	32.0/21.6
ఆదిలాబాద్	33.8/21.5	హైదరాబాద్	31.2/22.1
నల్లగొండ	33.5/25.6	రంగారెడ్డి	31.2/22.1
ఒంగోలు	33.3/26.1	కరీంనగర్	30.6/23.4
విశాఖపట్నం	33.2/26.6	కర్నూలు	30.4/24.5
శ్రీకాకుళం	33.0/26.8	నిజామాబాద్	30.4/24.5
విజయనగరం	33.0/26.8	ఏలూరు	30.0/27.6
విజయవాడ	32.4/25.9	రాజమండ్రి	30.0/27.6
కడప	32.3/25.5	తాడేపల్లిగూడెం	30.0/27.6
ఖమ్మం	32.2/22.0	కాకినాడ	29.3/27.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	సరదాగా కాసేపు
ఉ.09.30	జ్యూక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	భవిత
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
రా.07.30	స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ



మూవీస్ నౌ
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్కైక్రే




హెచ్‌బీవో
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్–3
రా.11.22 ఆర్గో



స్టార్ మూవీస్
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2



మా మూవీస్
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్

ప్రతిభకు పురస్కారం

- నగర పోలీసులకు ఐపీఎం పతకాలు
- స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా బహూకరణ

అంకిత భావంతో పనిచేస్తూ ప్రతిభ కనబరిచిన నగర పోలీసులకు గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం అందించే అత్యుత్తమ పతకమైన ఇండియన్ పోలీస్ మెడల్(ఐపీఎం)కు 2015 సంవత్సరానికి గాను నగరం నుంచి ముగ్గురు ఎంపికయ్యారు. ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్, స్పెషల్ బ్రాంచి ఎస్ఐ మైలవరపు శ్రీనివాసరావు, సీసీఆర్‌బీ హెడ్ కానిస్టేబల్ పులకల మాధవరావులకు కేంద్రం ఈ మెడల్స్‌ను ప్రకటించింది. వీటిని ఈ నెల 15న తిరుపతిలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అందుకోనున్నారు. పోలీసు శాఖలో ప్రతిష్టాత్మకంగా భావించే ఈ అవార్డులకు ఎంపికైన వీరిని పలువురు అధికారులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. మెడల్స్ గ్రహీతలు ఇప్పటికే తిరుపతి చేరుకున్నారు.

– అల్లిపురం(విశాఖ దక్షిణ)

పేరు : కింజరాపు ప్రభాకర్



వృత్తి : నగర ట్రాఫిక్ విభాగంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు

ప్రవేశం : 1991లో ఎస్ఐగా విశాఖ జిల్లా జీకే వీధిలో ప్రస్థానం ప్రారంభం. అనకాపల్లిలో స్పెషల్ బ్రాంచ్, ఎక్స్‌టెరిమిస్టు విభాగంలో ఎస్ఐగా, వన్‌టౌన్, కంచరపాలెం పోలీసు స్టేషన్లలో లా అండ్ ఆర్డర్ విభాగంలోను ఎస్ఐగా పనిచేశారు. 2001లో సీఐగా పదోన్నతి పొంది విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్‌లో విభాగంలో పనిచేశారు. నార్త్ ట్రాఫిక్ సర్కిల్, కోస్టల్ సెక్యూరిటీలోను, కంచరపాలెం లా అండ్ ఆర్డర్‌లో సీఐగా బాధ్యతలు చేపట్టారు. 2013లో డిప్యూటీ సూపరెండెంట్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతిపై హైదరాబాద్ ఇంటెలిజెన్స్ విభాగంలో బాధ్యతలు చేపట్టారు. విశాఖపట్నం సిటీ పోలీస్ ట్రైనింగ్ స్కూల్‌లో ఏసీపీగా బాధ్యతలు నిర్వహించారు. 2014 నవంబర్ 9 నుంచి సహాయ పోలీస్ కమిషనర్(ఏసీపీ) ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు.

అందుకున్న పురస్కారాలు : 26 ఏళ్ల సర్వీసులో 35 నగదు అవార్డులు, 89 గుడ్ సర్వీస్ ఎంట్రైస్, 9 కమాండేషన్స్, 4 మెరిట్ సర్టిఫికెట్‌లు, 2006లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సేవా పతకం, 2007లో ఉత్తమ సేవా పతకం అందుకున్నారు.

పేరు : మైలవరపు శ్రీనివాసరావు



వృత్తి : నగర స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్‌స్పెక్టర్

ప్రవేశం : 1982లో విశాఖ నగరం పోలీసు కమిషనరేట్‌లో ఆర్మ్‌డ్ రిజర్వు కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. 1988లో ఏఆర్ నుంచి సివిల్ కానిస్టేబుల్‌గా చింతపల్లి, అనకాపల్లి, యలమంచిలి, పాయకరావుపేట, రోలుగుంట ప్రాంతాల్లో విధులు నిర్వహించారు.1990లో హెడ్ కానిస్టేబుల్‌గా పాయకరావుపేటలో బాధ్యతలు చేపట్టారు. 2006లో ఏఎస్ఐగా యలమంచిలిలో చేరారు. 2010లో ఎస్ఐగా స్పెషల్ ఇన్ఫర్మేషన్ బ్రాంచ్‌లో పని చేశారు. 2016 నుంచి ఇప్పటి వరకు స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐగా కొనసాగుతున్నారు.

అందుకున్న పురస్కారాలు : ఇప్పటి వరకు ఈయన 20 నగదు రివార్డులు, ఒక సేవా పతకం అందుకున్నారు.

పేరు : పులకల మాధవరావు



వృత్తి: నగర సెంట్రల్ క్రైం రికార్డ్స్ బ్యూరోలో హెడ్ కానిస్టేబుల్

ప్రవేశం : 1984లో త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. 1991–96 వరకు విశాఖ సీబీఐలో కానిస్టేబుల్‌గా, 2001 వరకు గాజువాక ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా, 2006 వరకు టూటౌన్ ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా, 2012 వరకు హార్బర్ పోలీస్‌స్టేషన్ శాంతిభద్రతల విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేశారు. 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది సీసీఆర్‌బీలో బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడే పనిచేస్తున్నారు.

అందుకున్న పురస్కారాలు : ఇప్పటి వరకు 76 నగదు రివార్డులు, 4 మెరిట్ సర్టిఫికెట్లు, 3 కమాండేషన్ పతకాలు అందుకున్నారు.

కారు ఢీకొని వృద్ధుడి మృతి



సంఘటన స్థలిలో మృతదేహం, ప్రమాదానికి కారణమైన కారు

పీఎంపాలెం(భీమిలి): అతివేగంగా వచ్చిన కారు 16వ నంబరు జాతీయ రహదారిపై టైల్స్ మార్ట్ వద్ద చంద్రంపాలెం సమీపంలో ఓ వృద్ధుడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పీఎం పాలెం పోలీసులు, స్థానికులు తెలపిన వివరాలిలా ఉన్నాయి. జీవీఎంసీ 5వ వార్డు స్వతంత్రనగర్ సమీప దోబీ కాలనీకి చెందిన రిక్షా కార్మికుడు పులుగు తాతబ్బాయి(68) శనివారం ఉదయం చంద్రంపాలెం సమీపంలో రోడ్డు దాటుతున్నాడు. కారు షెడ్ నుంచి కొమ్మాది కూడలి వైపు వస్తున్న కారు ఆయనను బలంగా ఢీకొట్టి కొంత దూరం ఈడ్చుకుని వెళ్లిపోయింది. దీంతో తాతబ్బాయి అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవర్ మద్యం సేవించి అతి వేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్టు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. మృతుడు కుమారుడు గౌరునాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

గోస్తనీలో గల్లంతైన వ్యక్తి మృతి



మృతుడు ఈశ్వరరావు

భీమునిపట్నం: తగరపువలస గోస్తనీ నదిలో శుక్రవారం సాయంత్రం గల్లంతైన ఈశ్వరరావు మృతదేహం శనివారం నదిలో లభ్యమైంది. ఆనందపురం ఎస్సీ కాలనీకి చెందిన ఈయనకు భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఈశ్వరరావు ప్రమాదవశాత్తు పడిపోయాడని కొందరు.. వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని మరికొందరు స్థానికంగా చర్చించుకుంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

ఆరిలోవ(విశాఖ తూర్పు): చినగదిలిలో ఓ వ్యక్తి భవనం పైనుంచి పడి మృతి చెందాడు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చినగదిలిలో కుటుంబంతో నివాసముంటున్న సింహాచలం(60) కొన్నాళ్లుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. శనివారం మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం మేడపై మొదటి అంతస్తు బాల్కానీలో కూర్చున్నాడు. వర్షం పడడంతో గచ్చు తడిపోయింది. ఈ క్రమంలో కిందకు దిగుతూ ఆయన జారిపోయి పైఅంతస్తు నుంచి కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు కుమారుడు సంతోష్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

లాడ్జిలో శ్రీకాకుళం జిల్లా వాసి ఆత్మహత్య

అల్లిపురం(విశాఖ దక్షిణ): లాడ్జిలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. టూటౌన్ సీఐ జి.వి.రమణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా భామిని గ్రామానికి చెందిన దుప్పాడ కల్యాణచక్రవర్తి ఈ నెల 9వ తేదీ రాత్రి 7.30 గంటల ప్రాంతంలో అల్లిపురం కెప్టెన్ రామారావు జంక్షన్ దరి రియో గ్రాండ్ హోటల్‌లో గదిని రెండు రోజులకు అద్దెకు తీసుకున్నాడు. పోటీ పరీక్ష నిమిత్తం వచ్చానని హోటల్ సిబ్బందికి తెలిపాడు. గది నుంచి చక్రవర్తి బయటకు రాకపోవటంతో శుక్రవారం సాయంత్రం హోటల్ సిబ్బంది తలుపులు తట్టారు. లోపలి నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఉదయం లేపవచ్చని వెళ్లిపోయారు. మళ్లీ శనివారం ఉదయం సిబ్బంది తలుపులు తట్టి చూశారు. అయితే లోపలి నుంచి దుర్వాసన వస్తుండడంతో అనుమానంతో టూటౌన్ పోలీసులకు లాడ్జి యజమాని ప్రదీప్‌కుమార్ ఫిర్యాదు చేశారు. ఎస్ఐ మహేష్ తన సిబ్బందితో వచ్చి లాడ్జిలోని గది తలుపులు తెరిచారు. లోపలికి వెళ్లి చూడగా.. కల్యాణ చక్రవర్తి బెడ్‌షీట్‌తో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. మృతదేహాన్ని కిందికి దించి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. గదిలోని మృతుని వస్తువుల ఆధారంగా పోలీసులు అతని బంధువులకు సమాచారం అందించారు. మృతుడు ఆశీలుమెట్ట సమీపంలోని చైతన్యకాలేజీలో ట్యూటర్‌గా పనిచేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

సీతమ్మధార(విశాఖ ఉత్తర): పాఠశాల నుంచి తప్పిపోయిన నాలుగేళ్ల బాలుడిని ఆటోడ్రైవర్ ద్వారకాజోన్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించాడు. వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెం మంగాపురం కాలనీకి చెందిన మదీనా వల్లీ, షేక్ మదినాబీబీలు తమ కుమారుడు షఫీ(4)ని రాణి మెమోరియల్ పాఠశాల వద్ద ఉదయం 8 గంటల సమయంలో దింపేసి వెళ్లిపోయారు. అయితే పాఠశాల ఉదయం 8.45 గంటలకు తెరుస్తారు. దీంతో అప్పటికి ఎవరు రాకపోవడంతో ఏం తోచక ఆ బాలుడు మద్దిలపాలెం వరకు వచ్చేశాడు. అక్కడి నుంచి సత్యం మీదుగా గురుద్వారా జంక్షన్ వైపు ఆయోమయంగా నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఇంతలో అటు వైపు వెళ్తున్న ఆటోడ్రైవర్ గమనించి బాలుడ్ని తల్లిదండ్రుల పేర్లు అడిగినా సమాచారం రాకపోవడంతో ద్వారకాజోన్ పోలీసులకు అప్పగించాడు. పోలీసులు ప్రశ్నించినా సరైన సమాధానం రాకపోవడంతో బాలల ఆశ్రయానికి అప్పజెప్పాలని నిర్ణయించుకున్నారు. దీంతో చైల్డ్‌లైన్‌కు సీఐ రాంబాబు ఫోన్ చేశారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ.సత్యనారాయణ ద్వారకాజోన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సీఐను కలిశారు. ఈ విషయం తెలుసుకున్న చైల్డ్ ప్రొటక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీతారాం కూడా అక్కడికి వచ్చారు. ఈలోగా సమాచారం అందుకున్న తల్లిదండ్రులు ద్వారకా జోన్ స్టేషన్‌కు చురుకున్నారు. వారిని పూర్తి వివరాలు సేకరించి బాలుడిని అప్పగించారు. తప్పిపోయిన కుమారుడు కనిపంచడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.



చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన ద్వారకా పోలీసులు

వేధింపులపై లా విద్యార్థిని ఫిర్యాదు

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): ఆంధ్రా యూనివర్సిటీలో లా చదువుతున్న ఓ విద్యార్థిని తనను వేధిస్తున్నాడంటూ తోటి విద్యార్థిపై ఎంవీపీ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెంలో నివాసముంటున్న ఓ యువతి ఆంధ్రా యూనివర్సిటీలో లా చదువుతోంది. ఇదే ప్రాంతానికి చెందిన విజయబాబు అనే విద్యార్థి కూడా లా చదువుతున్నాడు. విజయబాబు తనకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుతూ తన ఫొటోను మార్ఫింగ్ చేసి మానసికంగా వేధిస్తున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు సీఐ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

- మరొకరికి తీవ్ర గాయాలు



ప్రమదంలో మృతి చెందిన ఆదిత్య సింగ్

భీమునిపట్నం: భీమిలి–విశాఖ బీచ్ రోడ్డులో గొల్లల తిమ్మాపురం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. భీమిలి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నగరంలోని 104 ఏరియాకు చెందిన వ్యాపారి కమలేష్ కుమారుడు ఆదిత్యసింగ్ (20) బుల్లయ్య కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ఇదే ప్రాంతానికి చెందిన ఈయన స్నేహితుడు సిద్ధార్థబట్ నగరంలో ఇంటర్ చదువుతున్నాడు. ఈయన తండ్రి నేవీ ఉద్యోగి. ఆదిత్యసింగ్, సిద్ధార్థబట్ కలిసి స్కూటీపై భీమిలి వెళ్లారు. తిరుగు వస్తుండగా వర్షం పడడడంతో తిమ్మాపురం వద్ద స్కూటీ జారీ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆదిత్యసింగ్ అక్కడికక్కడే మృతి చెందగా.. సిద్ధార్థ బట్ తీవ్ర గాయాలతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి చికిత్స పొందుతున్నాడు. కేసును భీమిలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గోరఖ్‌పూర్‌లోని ప్రభుత్వాస్పత్రిలో ఆక్సిజన్ అందక సుమారు 60మందికి పైగా చిన్నారులు మరణించిన దయనీయ సంఘటన ఒక్కసారిగా దేశాన్ని ఉలికిపాటుకు గురి చేసింది. చిరుదీపాలను కాపాడలేని బాధ్యతారాహిత్యం కళ్లకు కట్టినట్లయింది. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఈ ఘటన మన ఆస్పత్రుల్లో పరిస్థితేమిటి అని ప్రతి ఒక్కరూ ఆలోచించేలా చేసింది. ఉత్తరాంధ్రకే పెద్దాస్పత్రి అయిన కేజీహెచ్ పిల్లల విభాగాన్ని పరిశీలిస్తే సౌకర్యాల లేమి, సిబ్బంది కొరత, రోగులపైనే మందుల భారం.. వంటి అంశాలు వెలుగు చూశాయి. పెద్దాస్పత్రిలో చిన్నారులకు అందే వైద్యసేవలు, అక్కడి వార్డుల్లో సౌకర్యాలపై సాక్షి ఫోకస్..

మన పెద్దాస్పత్రి పరిస్థితేంటి?



ఒకే మంచంమీద ఇద్దరు చొప్పున వైద్యం పొందుతున్న చిన్నారులు

- దయనీయంగా కేజీహెచ్ పిల్లల వార్డు
- ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురికి వైద్యం
- వేధిస్తున్న సిబ్బంది కొరత



పాత పోస్టాఫీసు(విశాఖ దక్షిణం):

ఉత్తరాంధ్ర ఆరోగ్యప్రదాయినిగా పేరుప్రఖ్యాతులున్న పెద్దాస్పత్రి కేజీహెచ్. మూడు జిల్లాల్లో పేదలకు ఏ అనారోగ్యం వచ్చినా ఎంతో ఆశతో ఇక్కడికే వస్తారు. తమ కంటిరెప్పల వంటి చిన్నారులకు సుస్తీ చేస్తే ఈ ఆస్పత్రిపై నమ్మకంతోనే వందల కిలోమీటర్లు ప్రయాణించి ఈ గూటికి చేరతారు. మరి ఇక్కడ వైద్యసేవలు ఎలా ఉన్నాయనే అంశంతో పాటు అక్కడి సౌకర్యాలు పరిగణనలోకి తీసుకోవలసిందే. అయితే కేజీహెచ్ పీడియాట్రిక్స్ (పిల్లల విభాగం)లో సేవల వరకు బాగానే అందుతున్నా సదుపాయాల లేమి ఆందోళన కలిగిస్తోంది. ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు పిల్లలకు వైద్యం చేస్తున్న దుస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుంది. అనారోగ్యంతో వచ్చే పిల్లలకు ఇన్ఫెక్షన్ వస్తుందేమోననే భయం అందరిలో నెలకొంది.

ఇన్ఫెక్షన్ సోకితే..?

ఇక్కడి పిల్లల విభాగంలో ఉన్న ఇంటెన్సివ్ పీడియాట్రిక్ కేర్ యూనిట్ (ఐపీసీయూ)లో 42 మంచాలున్నాయి. కానీ రోజూ వచ్చే రోగులు 100 మందికి పైనే ఉంటారు. దీంతో ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గుర్ని ఉంచి సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు చిన్నారులను ఉంచడం వల్ల ఒకరికి ఇన్ఫెక్షన్ ఉంటే అది రెండో వారికి సోకే ప్రమాదం ఉండటంతో వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.



ఖరీదైన మందులు కొనేదెలా?

పిల్లలకు అవసరమైన ఖరీదైన మందులు ఇక్కడ అందుబాటులో లేకపోవడంతో బయట దుకాణాల్లో కొనాల్సి వస్తోందని రోగుల కుటుంబ సభ్యులు తెలిపారు. ఖరీదైన మందులను ఆరోగ్యశ్రీ ఉన్నవారికి మాత్రమే పంపిణీ చేస్తూ.. మిగిలినవారిని బయట కొనుగోలు చేయమంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లాడికి సుస్తీ చేయడంతో తెల్ల కార్డు పట్టుకుని వస్తే అది సరిపోదంటున్నారని, మందులు తామే కొనుక్కోవలసి వస్తోందని చెబుతున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తమకు మందుల కొనుగోలు భారమవుతోందని ఆందోళన చెందుతున్నారు.

అధికారులు, నేతలు దృష్టి సారించాలి

ప్రభుత్వ ఆస్పత్రులకు అందిస్తున్న నిధుల్లో అత్యధిక భాగం కేటాయించి శిశు మరణాలను తగ్గిస్తామని ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. కానీ ఇక్కడి పరిస్థితి ఏమిటీ అనేది కనుల ముందే ఉంది. ఈ విభాగానికి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని రోగుల కుటుంబసభ్యులు కోరుతున్నారు.

సిబ్బంది కొరత.. పని ఒత్తిడి

రోగుల సంఖ్యను బట్టి వాస్తవానికి 20 మంది వైద్యులు, మూడు షిఫ్టుల్లో 20 మంది నర్సులు ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. కానీ ఈ వార్డులో ఉదయం షిఫ్ట్‌లో ముగ్గురు, మధ్యాహ్నం, రాత్రి షిఫ్టుల్లో ఇద్దరేసి చొప్పు నర్సులు సేవలందిస్తున్నారు. పీడియాట్రిక్ మెడిసిన్ ఎ, బి బ్లాకుల్లో మొత్తం 30 మంచాలు ఉన్నాయి. దాదాపు ప్రతి బెడ్ మీద ఒక చిన్నారికి వైద్యం చేస్తుంటారు. ఈ బ్లాకుల్లో ఉదయం ఇద్దరు, మధ్యాహ్నం, రాత్రి షిఫ్టుల్లో ఒక్కొక్కరు మాత్రమే సేవలు అందిస్తున్నారు. రెండు బ్లాకులను ఒకే నర్సు చూడడం కష్టసాధ్యమవుతోంది. ఉదయం నర్సులు తమ సేవలను పూర్తి స్థాయిలో అందించినా రాత్రి సమయంలో వీరు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.

డీసీఐకి రెండు భారీ ఆర్డర్లు

- రూ.102 కోట్ల బంగ్లాదేశ్ చానల్ పనులు
- ముంబై పోర్టు డ్రెడ్జింగ్‌కు రూ.141 కోట్లు



సముద్రంలో డ్రెడ్జింగ్ చేస్తున్న డీసీఐ నౌక

సాక్షి, విశాఖపట్నం: పెట్టుబడుల ఉపసంహరణ , ప్రైవేటీకరణ జరుగుతుందన్న ప్రచారం నడుమ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ)కు కొత్తగా రెండు భారీ ఆర్డర్లు వచ్చా యి. విశాఖ కేంద్రంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థ డీసీఐ కేటగిరి–1లో మినీ రత్న హోదాను కలిగి ఉంది. కోతకు గురయ్యే సముద్రతీరాలను సరిచేయడం, సముద్ర గర్భాల్లో పేరుకుపోయిన ఇసుకను తొలగించడంలోనూ, లోతులను, ఇసుక మేట లను సర్దుబాటు చేయడంలోనూ డీసీఐకి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని పుసుర్ చానల్ డ్రెడ్జింగ్‌కు రూ.102 కోట్ల విలువైన పనులకు డీసీఐకి ఆర్డరు లభించింది. ఇటీవలే ముంబై పోర్టులో డ్రెడ్జింగు పనుల నిర్వహణకు రూ.141 కోట్ల విలువైన ఆర్డరు దక్కింది. 1976 లో ఏర్పాటైన డీసీ ఐ అప్పట్నుంచి భారత నావికాదళంతో పాటు దేశంలోని వివిధ భారీ పోర్టుల్లో డ్రెడ్జింగ్ చేస్తూ లాభాలను ఆర్జిస్తోంది. డీసీఐ గత ఏడాది రూ.80 కోట్ల లాభాన్ని గడించింది. ఇటీవలబహ్రెయిన్‌లోని రియాద గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌తో వివిధ డ్రెడ్జింగ్ ఆపరేషన్లకు అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) కూడా కుదుర్చుకుంది. వీటన్నిటితో 2020 నాటికి డీసీఐ మినీ నవరత్న నుంచి నవరత్న హోదా దక్కించుకునే దిశగా అడుగులేస్తోంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం డీసీఐలో పెట్టుబడుల ఉపసంహరణకు పూనుకోవడంతో ప్రైవేటీకరణకు దారితీస్తుందని కొన్నాళ్లుగా ఆ సంస్థ ఉద్యోగుల ఆందోళన చేస్తున్నారు. దీనివల్ల తమ ఉద్యోగాలకు భద్రత ఉండదని భయపడుతున్నారు.

భక్తులతో పోటెత్తిన సింహగిరి



క్యూలో వేచి ఉన్న భక్తులు

సింహాచలం (పెందుర్తి): సింహగిరి శనివారం భక్తులతో పోటెత్తింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కేశఖండనశాల, దర్శక క్యూలు, మాడ వీధి భక్తులతో కిటకిటలాడాయి. స్వామి దర్శనానికి మూడు గంటలపాటు భక్తులు క్యూల్లో వేచి ఉండాల్సి వచ్చింది.

ఆధిక్యంలో విశాఖ జట్టు

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని వైఎస్ రాజారెడ్డి –ఏసీఏ మైదానంలో విశాఖ, పశ్చిమగోదావరి జట్ల మధ్య నిర్వహిస్తున్న మ్యాచ్‌లో విశాఖ జట్టు ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండోరోజు శనివారం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన విశాఖ జట్టు 89.4 ఓవర్లలో 288 పరుగులు చేసి ఆలౌటైంది. జట్టులోని నితీష్‌కుమార్‌రెడ్డి 119, హేమంత్‌రెడ్డి 87 పరుగులు చేశారు. పశ్చిమ గోదావరి బౌలర్లు శశిరాజ్ 4, జాన్‌రిచర్డ్స్ 3 వికెట్లు తీశారు. విశాఖ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 120 పరుగుల ఆధిక్యం సాధించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పశ్చిమగోదావరి రెండో రోజు ఆట ముగిసే సమయానికి 10 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 21 పరుగులు చేసింది. జట్టులోని బాలాజీ 7, రూపేష్ పరుగులేమీ చేయకుండా క్రీజులో ఉన్నారు.

విజయీభవ!

- రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు తెనుగుపూడి గురుకుల విద్యార్థులు
- 19, 20, 21 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలు...



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ రమణ

దేవరాపల్లి (మాడుగుల): తెనుగుపూడి గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. విశాఖ బుల్లయ్య కాలేజీలో ఈ నెల 5న జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపారని స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.వి. రమణ శనివారం తెలిపారు. 16 ఏళ్ల విభాగంలో షాట్‌పుట్ పోటీల్లో ప్రథమ సంవత్సర బైపీసీ విద్యార్థి, 18 ఏళ్ల విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ సంవత్సర బైపీసీ విద్యార్థి ఎం.శ్రీను, 3000 మీటర్ల పరుగు పందెంలో బైపీసీ ద్వితీయ సంవత్స విద్యార్థి వి. మురళీ సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.

టెన్నికాయిట్‌కు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు తెనుగుపూడి గురుకుల పాఠశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికయ్యారు. అనకాపల్లిలో ఈ నెల 7న నిర్వహించిన జిల్లా జట్ల ఎంపికలో స్థానిక గురుకుల పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు ఎ. గణేష్, బి. చైతన్య ప్రతిభ చూపారన్నారు. వీరంతా ఈ నెల 19, 20, 21 తేదీలలో కడపలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు.

రెండు దారులు.. అయినా తిప్పలు

- లక్షల రూపాయలు నేలపాలు
- శిథిలమైన రోడ్లు
- అవస్థలు పడుతున్న బాందేవుపురం వాసులు



గోతులు పడిన బీటీ రోడ్డు



రాళ్లు తేలిన మెటల్ రోడ్డు

పద్మనాభం :

మండలంలోని బాందేవుపురం పంచాయతీ విజయరాంపురం గ్రామానికి రెండు రోడ్లు ఉన్నా ప్రజలకు ఉపయోగపడం లేదు. అత్యవసర సమయాల్లో నరకం చూస్తున్నారు. అయినా పాలకులు స్పందించక పోవడంపై మండిపడుతున్నారు.

రెండు రోడ్లు ఉన్నా..

గ్రామ ప్రజలు రాకపోకలు సాగించడానికి రెండు రోడ్లు ఉన్నాయి. అయితే అవి రాళ్లు తేలి పోవడంతో రాకపోకలు సాగించడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2008లో బాందేవుపురం–అలమండ ఆర్‌ఎస్ ఆర్ అండ్‌బీ రోడ్డు నుంచి విజయరాంపురం వరకు పీఎంజీఎస్‌వై నిధులు రూ.45లక్షలతో బీటీ రోడ్డు వేశారు. నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలివ్వడంతో వేసిన మూడు నెలలకే సగం రోడ్డు గోతులు పడింది. దీని స్థానంలో సిమెంటు రోడ్డు వేశారు. తర్వాత మిగతా రోడ్డు గోతులు పడింది. రాళ్లు తేలింది. వర్షం కురిస్తే గోతులు వర్షం నీటితో నిండిపోతున్నాయి. నాలుగేళ్లు కావస్తున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు.

బాందేవుపురం రెల్లి కాలనీ నుంచి విజయరాంపురం వరకు 2010లో ఉపాధి హామీ నిధులు రూ.33లక్షలతో మెటల్ రోడ్డు వేశారు. ఈ రోడ్డు ఏడాదికే శిథిలావస్థకు చేరుకుంది. గ్రామంలో ఉన్న వారు అధిక శాతం మంది నిరుపేదలు. వీరు ఉదర పోషణ కోసం కూలి పనులకు ఉదయం వేరే ప్రాంతాలకు వెళ్లి రాత్రికి ఇంటికి చేరుకుంటారు. రోడ్లు రాళ్లతో దర్శనమివ్వడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురవుతున్నారు.పాదచారులు కూడా మార్గం కనిపించక వీరు రాళ్లు తన్నుకుని పడిపోతున్నారు. ద్విచక్ర వాహన చోదకులు గోతుల్లో పడి ప్రమాదాల పాలవుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



బాందేవుపరం–అలమండ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి విజయరాంపురం వరకు గల రోడ్డు సగం గోతులు పడింది. దీని వల్ల దీనిపై రాక పోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నాం. మా గ్రామంలో ఉన్న వారు ఎక్కువ మంది నిరుపేదలం. ఉదయం కూలి పనుల కోసం వేరే ప్రాంతాలకు వెళ్లి రాత్రికి చేరుకుంటాం. రాత్రి వేళల్లో చీకటి కావడంతో రాళ్లు తన్నుకుని పడిపోతున్నాం. **– ఎన్నింటి సన్యాసమ్మ**, విజయరాంపురం

రెండు రోడ్లున్నా ఏం ప్రయోజనం



మా గ్రామానికి రెండు రోడ్లు ఉన్నాయి. వీటిలో ఒక రోడ్డు కూడా బాగోలేదు. రెండు రోడ్లు శిథిలావస్థలో ఉండడంతో ఉపయోగ పడడం లేదు. రాళ్లు తేలిపోవడంతో నడవడానికి ఇబ్బంది కరంగా ఉంది. వీటి మరమ్మతుల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. **– గంగిరెడ్ల రమణమ్మ**, విజయరాంపురం

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆనందపురం : పరదేశిపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం లైన్ల మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా మండలంలోని ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానిక సబ్ స్టేషన ఏఈ ఎస్.వి.రమణ తెలిపారు. బొడ్డపాలెం ఇండస్ట్రియల్ ఏరియాలోని పరిశ్రమలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటలు వరకూ విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పరిశ్రమల యాజమాన్యాలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు



కుర్చీలాటలో పాల్గొన్న దివ్యాంగ విద్యార్థులు

ఆనందపురం : మండల విద్యావనరుల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం దివ్యాంగ విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరుగు పందెం, కుర్చీలాట, ఖోఖో, ఆటలు నృత్య పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఎస్.ఎం.ఆర్.వాణి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలో చేర్పించి తల్లి దండ్రులు వారికి మంచి భవిష్యత్తు కల్పించాలని కోరారు. సహిత విద్యా ఉపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయరాలు డి.ఎల్.ఎన్. సరోజిని పాల్గొన్నారు.

ఆలోచింపజేసిన సైన్స్ ఫెస్ట్



సైన్స్ ఫెస్ట్ సర్టిఫికెట్స్‌తో విద్యార్థులు, యజమాన్యం

కొమ్మాది(కె.నగరపాలెం): భీమిలి రూరల్ మండలం కె.నగరపాలెం పంచాయతీలో గల ది ప్రెసిడెన్సియల్ స్కూల్లో శనివారం సైన్స్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఆరు నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులు తయారు చేసిన ఐ డిటెక్టర్, ఐరోబో, ఐ స్పార్క్, ఐడిజైన్, ఐకోడ్, ఐప్రోటో వంటి వాటి పనితీరుతో పాటు రోబో వల్ల మన భవిష్యత్ విధి విధానాలను సులభతరం చేస్తాయని, వాటి పనితీరును, వాటి ఉపయోగాలను విద్యార్థులు క్షుణ్ణంగా వివరించారు. ప్రిన్సిపాల్ ఇష్విన్ కౌర్ ఆనంద్, ప్రెసిడెంట్ డి.ఎస్. ఆనంద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ బయట పడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణిమ, రేవతీరావు, జీరు మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

15న ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

భీమునిపట్నం: భీమిలిలోని కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15వతేదీన ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభిస్తున్నట్టు ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణత సాధించిన పేద విద్యార్థులకు దీన్ని ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6గంటల వరకు శిక్షణ ఉంటుందని అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9849581826, 8885385666 నంబర్లలో సంప్రదించాలాని కోరారు.

బైకు ర్యాలీకి కదలిరండి



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

కొమ్మాది(చేపలుప్పాడ): క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆదివారం జరగబోయే తిరంగ మిత్ర బైకుర్యాలీకి తీర ప్రాంత బీజేపీ నాయకులు, కార్యకర్తలు కదిలి రావాలని బీజేపీ యువ మోర్చా సిటీ ఉపాధ్యక్షుడు దోని నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం చేపలుప్పాడ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఎం. నాగేంద్ర ఆధ్వర్యంలో ఆర్‌కే బీచ్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద సాయంత్ర 5 గంటలకు జాతీయ జెండా పట్టుకుని బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. జైబోలో భారత్ మాతాకీ జై అనే నినాదాలతో నిర్వహించనున్న ర్యాలీకి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు డి. త్రినాథరావు, సూరాడ యల్లయ్య, గణేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సుజల పథకం ప్రారంభం



మద్దిలో ఎన్టీఆర్ సుజల పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పద్మ

పద్మనాభం: మద్దిలో ఎన్టీఆర్ సుజల పథకాన్ని, రూ.5 లక్షలతో నిర్మించిన అంగనవాడీ భవనాన్ని శనివారం ఎంపీపీ కె.పద్మ ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు ఎం.సూరమ్మ, గ్రామ కార్యదర్శి రాజేశ్వరరావు, సాక్షర భారత్ మండల కో–ఆర్డినేటర్ కె.పైడినాయుడు, అంగన్‌వాడీ కార్యకర్త కె.వెవెంకటలక్ష్మి పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న సభ్యులు

భీమునిపట్నం: ఇక్కడ కృష్ణాకాలనీ సమీపంలోని నవ జీవన్ సేవాశ్రమం లోని అనాథ పిల్లలకు శుక్రవారం ఆనందపురం మండలం బాకురుపాలేనికి చెందిన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న 86 మంది పిల్లలకు కోరాడ ఆదినారాయణ అన్న కోరాడ లక్ష్మణరావు జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. ఇందులో సభ్యులు గొర్లె అప్పలనాయుడు, గాదిపల్లి పైడిరాజు, రవి, గోపి, ఆశ్రమ నిర్వాహకుడు స్వామినాయుడు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తాలూకు, సంతపేట, కుమ్మరివీధి కాపురస్తులు శ్రీమతి పొట్నూరు రమణమ్మ W/o. Late. సంగమేశ్వరరావు మరియు వారి కుమారుడు శివప్రసాద్ యిచ్చిన భోగట్టాపై యిచ్చిన నోటీసు.

శ్రీ పొట్నూరు సంగమేశ్వరరావు తండ్రి శ్రీ సన్యాసప్పుడు మరియు శ్రీ కొప్పాక సోములు ఉమ్మడిగా ఎ.0.96 1/2 శెంట్లు భూమిని (2.89 శెంట్లు) Old S.No.2 మరియు కొత్త సర్వే నెం.3/8 టి.నగరపాలెం, భీమునిపట్నం గ్రామంలో గల భూమిని 7-7-1952వ దాక్యుమెంట్ నెం.1038/1952వ, శ్రీ పొట్నూరు నారాయణస్వామి S/o. నరసింహులు మరియు వారి కుటుంబీకుల నుంచి రిజిష్టరు దస్తావేజు ద్వారా ఉమ్మడిగా పొంది వారి స్వాధీనానుభవములో ఉన్నటువంటి ఆస్తి విషయమై నా క్లయింటు విశాఖపట్నం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో OS 1924/2012 ద్వారా పంపకానికి శ్రీ కొప్పాక సోములు S/o. సోములు (లేటు) వారి కుటుంబీకులపై దావా తెచ్చినందున, సదరు ఆస్తిని కొంతమంది వ్యక్తులు తమదే అని చూపించి తప్పుడు రికార్డుల ద్వారా అమ్మచూపుతున్నారని తెలియవచ్చినది. సదరు ఆస్తిని ఎవరైనా పురోజీలు పొందినా, కొనుగోలు చేసినా, నష్టపోవుదురు అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

D.V.S.S.A.N. RAMALINGA RAJU
Advocate
D.No.49-28-15, Madhuranagar,
Visakhapatnam. Cell: 98480 15489, 79815 77937

సాక్షి COLOURS

PLOT FOR SALE

■VUDA PLOTS సిటీకి చేరువలో చక్కటి డెవలప్‌మెంట్స్‌తో LP నెం. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకం. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 83414 12727, 77939 98333 [V- 8333]

LAND FOR SALE

■కర్నూలు జిల్లా, ఓర్వకల్లు (మం.) శకునాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆనుకుని వున్న 7 ఎకరాల 4 సెంట్ల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి), సోలార్‌పవర్ ప్లాంట్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో 7 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి) అమ్మబడును. 77991 70419. [L-598116]

MY LITTLE HEARTS
A Play School
Nursery, LKG, UKG
Day Care
FREE Admission
Nr. Krishna College, beside Veerubabu Temple, Maddilapalem
✆70327 11397

పారా మెడికల్ డైరెక్ట్ అడ్మిషన్లు
3Yrs.B.Sc(MLT) GNM &
2 Yrs MLT, MPHW, Othalmictech
అర్హత : 10th, ఇంటర్ | KGHలో ప్రాక్టికల్ ట్రైనింగ్
Scholorship for SC/ST/BC
A.P.Govt. నర్సింగ్ కౌన్సిల్, ఇంటర్ బోర్డులతో ఆమోదించబడినది. DDR కాలేజి
✆91001 33993/ 90594 18627 / 94410 58000

ONE SITTING IN AP & OTHER STATE UNIVERSITIES
Degree, P.G., Poly.Diploma, B.Tech, M.Tech, M.Phil, Ph.D, B.P.T, M.P.T, B.Ed, All Paramedical Courses, Inter, 10th
IBMS COACHING CENTRE An ISO 9001-2008 Certified Regd. By Govt. of A.P. 721/2003
90306 46382

స్పోకెన్ ఇంగ్లీషు
శ్రీమేధా ఇన్స్‌టిట్యూట్లో గాని మీ ఇంట్లో వద్దనైనా సులభ పద్ధతిలో స్పోకెన్ ఇంగ్లీషు నేర్పబడును
→ విద్యార్థులకు, గృహిణులకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు, ఆసక్తి గలవారెవ్వరైనను.. సంప్రదించండి:
99 666 11 915

pacs Professional Success Gives
PSR Academy AND Counselling Services
Best Coaching for
Group-IV
S.I,Constables,VRO/VRA, RRB
Experienced Faculty
@ Madhurawada
Near Kommadi Jn:
Admissions in Progress
Register Quickly
Cell : 7288941177, 9848797790.

ENGINEERING TUITIONS
(BE, B.Tech, Polytechnic, B.Sc, B.Com, MBA, AMIE)
SPOKEN ENGLISH / HINDI
Computers: C,C++, Java, AutoCad
OmegA
Dwarakanagar, VSP-16.
Ph: 9347046459



■Medical Registration MBBS, BDS, BA, MS, BUMS, ANM, GNM, D.Ed, B.Ed, D-Pharma more details. SMS/Whatsapp : 9893869473 [H-691403]

SPOT ADMISSION 2017

■SPOT ADMINISSION 2017 B.Sc (Agricuture), B.A.M.S, M.B.B.S. Cont: 9177379123, 9492028760, www.stenora.in [K-863601]

HOME TUITIONS



■FRANCIS HOME TUITIONS & Academy LKG - 12th (ICSE / CBSE/ SSC) Inter (MPC/ BiPC/ MEC), Neet / IIT / Eamcet,B.Tech, Spoken English / French.@ Asilmetta. ✆ 96423 88556. [V- 5912]

TUTIONS

■Gupta Tution Center, NAD Jn, 6th - 10th CBSE/ ICSE/ SSC, Inter (IIT Maths). Home Tutions also available. ✆ 92915 11065 [V- 5751]



BUSINESS OFFER



■కరెంటు బిల్లులు, ట్రైన్, బస్సు, ఫ్లైట్ రిజర్వేషన్స్, ఆల్ మొబైల్ రీఛార్జిలు, బ్యాంకింగ్ సర్వీసులు ఏరియావైజ్‌గా పాయింట్స్ ఇవ్వబడును. Ph: 73961 72222 [V- 603692]

■స్వయం ఉపాధి : ఇంట్లోనే పేపర్ ప్లేట్లు తయారు చేసే మిషన్స్ కలవు. ముడి సరుకు ఇస్తాం. తయారైనవి మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. జనని ఏజెన్సీ, వైజాగ్. (నో చార్జెస్) ఫోన్ : 81793 33185. [V- 57]

■కార్తికేయ ఏజెన్సీస్ ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైనవి మేమే కొంటాం. రాజమహేంద్రవరం. Cell: 93942 36236. [R-721]

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-167]

DANCE CLASSES

■Western Kuchipudi 5-50 yrs. Male & Female. Joining by MIRACLE DANCE ACADEMY, Lawsonsbay Colony, Home coaching also. PH: 99664 85335. [V- 11821]


BUSINESS UNLIMITED
Broadway Home Theater Makeovers
We build the Cinema Express @ your home
INTERIORS | Home Theatres
YOGA MATS AVAILABLE
Gurudwara Jn., Vizag.
Cell: 98481 84903, 94414 66377

బిజినెస్ పార్టనర్ కావలెను
L& E డిఫెన్స్ అకాడమీ. Regd No. 783/2017 కొరకు ఆర్థిక స్థోమత కలిగిన ఫేకల్టీ పార్టనర్ కావలెను. Indian Navy, Army, Air Forces, Coast Guard. కోచింగ్ ఇవ్వబడును
8919841724, 7673997100

HOME SERVICES

■ మీ ఇంటి అవసరాల నిమిత్తం HR Home Services Appని Dwown Load చేసుకోండి, ఎలక్ట్రిషియన్స్, ప్లంబర్స్, పెయింటర్స్, ఇంజనీర్స్, డాక్టర్స్, మరిన్ని సదుపాయాలు పొందండి . PH: 88855 41515. [V- 5784]

GOLD FINANCE



■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

BEAUTY CARE



■ మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 15వేలకుపైగా సంపాదించుకొనుటకు టైలరింగ్/ బ్యూటిషియన్ కోర్సులు నేర్చుకోండి. (లేడీస్) NADలోగల మా A/C ఇనిస్టిట్యూట్. ✆ 90328 85801 [V- 5746]

CATERING SERVICES

■ బ్రాహ్మణులకు శుభవార్త : మడి ఆచారములతో మా ఇంటి వద్ద మాసికములు, ఆబ్ధికములు, సంవత్సరీకములు చేయించబడును. దొండపర్తి. ఫోన్ : 93939 27178, 99485 46561. [V- 5774]

■దేవా ఈవెంట్స్ మీ వివాహాది శుభకార్యములకు ఇందుపల్లి వారిచే రుచికరంగా వంట/కేటరింగ్ చేయబడును. M.V.P. కాలనీ. ఫోన్ : 94411 64422 [V-2132]

T.V. REPAIR



■ 95736 82631. మీ ఇంటి వద్దనే అన్ని కంపెనీల కలర్ TVలు, LED, DVD మైక్రోఓవెన్స్ వాషింగ్ మిషన్స్, A/c, ఫ్రీజ్ 3సం॥ సర్వీస్ వారెంటితో రిపేర్ చేయబడును. సాయి ఎలక్ట్రానిక్స్. [V- 596916]

■ 80085 66874, VS ఎలక్ట్రానిక్స్: మీ TV రిపేరా? అదే రోజు మీ ఇంటి వద్దనే Ex.Engg చే అన్ని కంపెనీల TV, LCD, LED, వాషింగ్ మిషన్స్, A/c గం॥లో స్పాట్ రిపేరు. (25సం॥ల సంస్థ) చార్జ్ 40/- 5సం॥లు వారంటి. [V- 596929]

■ 96667 96771. TV రిపేరా? మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/c, ఫ్రీజ్, మైక్రో ఓవెన్, వాషింగ్ మిషన్ 1 సం॥ వారెంటితో రిపేర్ చేయబడును. శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్. [V- 596930]

ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు Loans, పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, హోమ్ లోన్స్ ఇవ్వబడును
90529 68988

COMPUTER SERVICES

■Royal Technologies Desktop's, Laptop's and printer's service at your door step's and AMC's also. cont : 85007 90409, 94918 88151 [V- 596959]

WEBSITE

■Website @ 999/- only. Real Estate, E-commerce, Digital Marketing, SEO, Online promotions Etc. Contact: 91543 66677 [V- 596904]

PACKERS & MOVERS



■Sri Siri Packers & Movers house hold all over India & local. H.O.: VSP 94901 31251, 98662 78567, B.O.: HYD 96664 81748, RJY 94937 11865. [V- 1064]

ASTROLOGY



■శ్రీసాయిదుర్గ జ్యోతిష్యం. మీ ఎటువంటి సమస్యలకైనా 21 రోజుల్లో పరిష్కారం చూపబడును. స్త్రీ, పురుష వశీకరణ 100%. S.R.షాపింగ్ మాల్ ప్రక్కన, కొత్తగాజువాక. ఫోన్: 77022 01190. [V-596887]

AYURVEDIC



■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 7794009622. [H-693383]

యాత్రలు

■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీ లంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

OLDAGE HOME



■ Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. వైజాగ్. 96404 28395, 97047 13010. [V- 603747]

■ మన మధురవాడలో కీర్తన హోల్డేజ్ హెల్ప్‌లైన్‌లో వృద్ధులకు, పేషెంట్లకు, మంచాన ఉన్నవారికి సర్వీసు చేయుటకు మీ ఇంటికి పంపబడును. PH: 77318 04882, 95813 21767. [V- 683]

INVERTORS/ UPS

■ We deal with all types of Solar & Normal Inverters sales & Service. Sales price start from 9,000 to 50,000/- ✆ 99485 58663, 91828 40916 [V- 603677]



PLOT FOR SALE



■ 138 sq yds S/F 31'x40' very Nr. to BRTS Road & Kothavalasa Nr.Rly Station. vasanthavihar 2 BHK 2 Flats side by side 740 sft S/F for sale. Phone: 94251 32665/87909 65157 [V- 596807]

కేవలం 6 లక్షలకే ప్లాట్స్ @ కొత్తవలస
ప్రతీ సంవత్సరం 50,000/- లతో
100% Cash Back
92465 111 88

■ 293 sq yds E/F 3rd Plot from NH-5 Near Chaitanya Boys Hostel, Marikavalasa. Contact : 79813 78991 [V- 596809]

■ పెందుర్తి దగ్గరలో గండిగుండం దగ్గర 6 Lines రోడ్డుకి 2KM దూరంలో గల రామవరంలో VUDA L.P.No: 146/2016 Plots బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 95731 67219, 96421 94369 [V- 611641]

■ మదుపరులకు శుభవార్త! వైజాగ్‌లో గేటెడ్ కమ్యూనిటీ LPతో భోగాపురం హైవే, తగరపువలస హైవే, ఆనందపురం-శొంఠ్యాం హైవే, సబ్బవరం హైవే, కొత్తవలస హైవే, అచ్యుతాపురం హైవే. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఫోన్ : 89784 445498 [V- 596931]

■1 రూపాయితో సొంత ఇంటి కల సాకారం హైవేకి సమీపంలో తగరపువలస, రఘు కాలేజి ఎదురుగా, ఉడా LP ప్లాట్స్ కలవు. Req : AGMs, GMs ✆ 89191 67577 [V-596917]

■ ఫ్లాష్... ఫ్లాష్... 2 లక్షలకే 100 గ॥లు. అనకాపల్లికి 7 K.M. గంధవరం వద్ద 33', 25' రోడ్స్‌తో ల్యాండ్ కన్వర్షన్ ప్లాట్స్. * 6 లేన్స్ హైవేకి 3 K.M. కోడూరులో @ 2500 నో బార్గెన్. ✆ 70132 67963 [V- 1035]

■విశాఖలో ఉడా ప్లాట్లు హైవేని ఆనుకొని పెందుర్తి, ఆనందపురం, భోగాపురం, పైడిభీమవరం, శ్రీకాకుళం & లంకెలపాలెం దగ్గర స్పాట్ రిజిస్ట్రేషన్/వాయిదాలలో & బ్యాంక్ లోన్‌తో అమ్మకం. శ్రీదివ్య : 99491 29054 [V-29054]

■ స్మార్ట్ సిటీ విశాఖలో కొత్తవలస మరియు భీమసింగి నందు ఇళ్లు కట్టుకొనుటకు అనువుగా అన్ని సదుపాయాలతో ఇళ్ళ స్థలాలు కలవు. 90639 41668 [V- 3867]

■156, 267 squre yards sites for sale near main road sujathanagar Ph : 8142611234, 95053 04444. [V-65]

■1200 sq.yard, N facing, prime location in Rushikonda, close to Saipriya Resorts & Gitam College, out right sale. Ph: 94905 21127, 86392 98876 [V-53]

VUDA PLOTS FOR SALE
100% Bank Loan
15 Years Installments Main Road
ATCHUTHAPURAM
70930 40813

VUDA PLOTS FOR SALE
100% Bank Loan
15 Years Installments Near
SIMHACHALAM
79958 81655

■కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుటకు వీలుగా ఉడాప్లాట్లు 5,20,000/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకులోన్. సంప్ర॥ : 70363 22810 [V-901]

■100 చ॥గ॥ ఇంటి స్థలం 2,30,000 రూ॥ మాత్రమే. కొత్తవలసకు సమీపంలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లే అవుట్ నందు 30 ఫీట్ రోడ్స్, డ్రైనేజి, కన్వర్షన్ మొ॥ సదుపాయాలతో స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 88978 90608 [V-2596]


■Vadlapudi : 267 sq.yds W/F Tirumalanagar Lay-out (Road Soola) Lowest Price & R.Tallavalasa 1 KM Highway 200 s.y. for sale (Direct Parties Only). ✆ 95429 23234 [V-1005]

■బృందావన్ వ్యాలి PHASE-1, L.P. No:73/2015 విజయనగరం మెడికల్ కాలేజ్ దగ్గర 36 ఎకరాలలో ఆధునిక వసతులతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్ కలవు. C:9985656368, 8500120861, 7285910047 [S- 615880]

■అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 93906 65999 [B-378]

FLAT FOR SALE



■ 750 sft 2 BHK N/F 100% Vasthu very near to BRTS Road Baaji Junction. Phone : 98859 82935, 92466 66748 [V- 596806]

■ NAD, మర్రిపాలెం, కాకానినగర్, షీలానగర్, సుజాతనగర్‌లో 1000, 950 sft గల ఫ్లాట్స్ & ఇళ్లు, ఇళ్ళ స్థలాలు కలవు. ఫోన్ : 70132 01610. [V- 596932]

■ 3BHK 1650 Sft, IInd Floor, spacious Car Parking available at Tagarapuvalasa. Contact: 72071 02929 [V- 603672]

■ 2BR/ 3BR Flats Individual House అమ్మకమునకు కలవు. 100% లోన్ సదుపాయం. Contact: 97036 06588 [V- 603682]

FLAT FOR SALE
2 Bed Room, 850 Sft 1st Floor, N/F, Near Govt. High School, Gopalapatnam
Cont: 94946 97878

DELUXE FLATS FOR SALE
Ready to occupy 2&3 B/R (1050, 1300 Sft) Deluxe Flats for sale. Near Madhurawada RTC Depot, IT Park, Midhilapuri Road, Visakhapatnam
98481 43961, 94941 21961

TO-LET COMMERCIAL
Brand New Building 3 Floors of 1300 Sft each. Lift available. Suitable for Office, Guest House or Hostel. Prime Location @ JAGADAMBA Jn.,
89787 82255

Running Restaurant for Sale
at Dabagardens, beside Nellore Mess
Ph: 97003 71461 73497 80999

WANTED
DELIVERY EXECUTIVES
Requirements : DL, Bike, Smart Phone, Salary : 9500/-, Mobile Alavence : 450/-, Rs.3 Per Delivery, Job Location : Gajuwaka, Intrivews will be Conducted at MVP Colony
91009 41502

WANTED
Part Time/ Full Time income opportunity
85559 48419
73963 34486
98855 88474

FLATS FOR SALE
17 LAKHS ONLY, 2 BHK Flats for sale in Gated community Near SHEELANAGAR. Bank Loans Available
94941 66863, 98661 92956

FLAT FOR SALE
3B/R 1350 Sft 4th Floor G-Block N/F, gated community Apartment
Varshini Homes
Nr. BRTS Road, Appannapalem, Vepagunta.
89785 15398

SHOP FOR SALE
Reputed Well known Clothing Shop is for Sale with Stock & Interior. Prime Location, fully furnishied condition
98485 70379

COMPLEX FOR SALE
■ Commercial Complex for sale at Kancharapalem Main Road. For details Contact: 98481 99386 [V- 603694]



■ ప్రథమ స్వచ్ఛంద సంస్థ ద్వారా 18-30 సం॥ వయస్సు గల మహిళలకు నర్సింగ్ కోర్స్ (GDA) లో ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశం కల్పించబడును. కంచరపాలెం Cont : 85220 99931 [V- 596958]

WANTED
DELIVERY EXECUTIVES
Requirements : DL, Bike, Smart Phone, Salary : 9000/-, Mobile Alavence : 450/-, Rs.3 Per Delivery, Job Location : Railway New Colony & Hanumathawaka, Intrivews will be Conducted at MVP Colony
91009 41502

WANTED
Candidates to work as Marketing Managers, AGM & CMM's on Sal + Commission bases. Good Opportunity for Retired + House Wives by simply sitting in Office. No field work.
Contact: VIDYA 91107 89505

Deluxe Flats for Sale
1850 sft 3 BHK Deluxe Flats north & south facing at Sirugudinagar, YENDADA Petrol bunk. contact :
9848194252, 8309867183 9550255999

■ 2B/R Flat 1075 Sft N/F 4th Floor F.No: 403, Fall sealing, cupboards with Lift & Car park, Generator, 3Y Old. Dixit Avenue, Saibaba Street, Dabagardens, VSP. 70136 07940 [V- 596871]

■ 1055 sft 2 BHK 5th Floor E/F 100% Vastu, Granaid Flooring, car parking, next to cmr function hall, Venkojipalem highway. No brokers. Ph : 99499 63177 [V-603742]

■ Ready to Occupy 950 sft. New Delux 2 B/R FLAT (E/F) Lakshmi Narasimha Theatre back side Bapujinagar, 104 area. 2 wheeler parkg. Ph: 99482 42657, 79893 51031 [V-596927]

■ New 3 BHK Flat for sale at PM Palem, behind Axis bank situated in Fifth floor, South facing 1600 Square Feet & Independent House having two floors, each floor with a hall, Bed Room, Kitchen and bath room plus a separate shed for car garage and roof garden in second floor, built in 88 Syds. in same area. ✆ 94401 91902 [V- 1055]

■ Ready to occupy 2BHK Deluxe Flats 985 Sft W/F, 1015Sft N, W/F, 1045 Sft E/f. with intercom, CC Cams, Sh uittle court, OTIS lifts for sale. Nr. : NH-5, Chandrmpalem, Madhurawada. ph : 99590 21055, 99590 21056 [V-341]

■ 980, 1100, 1125, 1145, 1165 Deluxe Flats ready to occupy at Reg. Office backside at Chinamudhidiwada. Contact : 8142611234, 95053 04444. [V- 64]

■ 980 sft 2 Bed Room Delux Flat @20 lakhs ready to occupy opp petrol bunk road papayyarajupalem, sujatha nagar. Ph : 8142611234, 95053 04444. [V- 64]

■ 1195, 1215, 1245, 1275, Deluxe Flats 2 B/R U/C Near sivalayam Main Road, Sujata Nagar. Contact : 8142611234, 95053 04444. [V- 64]

■ 1145, 1160, 1180, 1405, 1430, 2,3 B/R Flats ready to occupy Opp. Petrol Bunk road, Papayyaraju palem, Sujathanagar. Ph : 8142611234, 95053 04444. [V- 64]

■ 2 Bed Room South Facing 1000 Sft Top Flr (G+3) at Sujathanagar, Chinamusidiwada. Cost: 25 Lakhs. Negotiable. Cell: 83746 31133 [V- 3503]

■ 1375 sq.ft. 2 BHK, North East Entrance, SF 2 i Flat for sale. at 'Anand Castle', Bakkannapalem, Madhurawada, cont : 98481 73075, 98665 22885 [V-687]

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ప్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/- మాత్రమే. ✆0863-2261313, 94904 51313 [G-46]

COMMERCIAL
■ Anakapalli New Building Available Rent for Shops, Showrooms, offices, Banks. with lift & Parking each floor 2800 Sft. Total 4 floors. Near Main Road Jn. Anakapalli. Cont : 098846 71909 [V- 598952]

INDUSTRY
■ 60 Kw Solar Roof Top Plant At ITC Guntur & 25 kw Roof Top Plant at Engineering College in Hyderabad 25 years PPA for Sale Contact: 9966030317/9966030372 [HA-48115]

HOUSE FOR SALE



■ సింహాచలం,SR పురం, లక్ష్మీపురం, పెందుర్తి, కొత్తవలసలో ఇల్లు, ప్లాట్స్, 17 లక్షల నుండి 1.5 కోట్లు. ఉడా, పంచాయితీ స్థలాలు 2,500/- నుండి 50 వేలు గజం. అమ్మా॥ కొనా॥ 89858 96889, 98852 11918 (లోన్స్ సదుపాయం) [V- 611679]

■ 50 గజా॥ 13 గదుల గల మూడు అంతస్తుల బిల్డింగ్. డాబాగార్డెన్స్ వెంకటేశ్వర మెట్టమీద అమ్మకమునకు కలదు. ఫోన్ : 90329 89121, 94602 64092 [V- 596802]

■ 3 BHK 2600 Sft. Deluxe Duplex Houses for Sale with Car Parking (VUDA) at Chinamushidiwada, Cont : 98482 15235 / 0891-2558326 [V-596883]

■ సింహాచలం, SR పురం, శ్రీ మిత్ర టౌన్‌షిప్‌లో 90 గజాల E/F ఇల్లు అమ్మకానికి కలదు. ఫోన్ : 97035 59964, 81213 49873 [V- 3505]

■ 90, 125, 130, 167 Deluxe Duplex Indp. Houses Ready to occupy, Opp. petrol Bunk Road Papayya rajupalem, Sujatha nagar, Ph : 8142611234, 95053 04444. [V- 65]

■ 120, 130, 145, 160 Deluxe Individul Houses under Construction Near Main Road Mahathi School, Purushothampuram Ph : 8142611234, 95053 04444. [V- 65]

■ 100, 135, 150, 167 Deluxe Duplex Houses Indv. Houses Ready to occupay at saradapitam, Chinnamusidiwada. Ph : 8142611234, 95053 04444. [V- 65]

SITES FOR SALE
■ COMMERCIAL sites for sale in and arround pendurthi contact : 95509 08813/ 96528 64286 [V-603699]

TO-LET
■ Commercial space Ground Floor 4360 sft (2335+2025) for Banks/Offices/ Godown at Yandada. NH-5 Facing Nr. Petrol Bunk. Ph : 92909 51370 [V-596928]

■ 3 BHK Flat, 2 Halls, 24hrs water, car parking. D.No.6-127, రవీంద్రనగర్ లాస్ట్‌బస్‌స్టాప్, 5వ వీధి, విశాఖ-40, ✆ 94405 36695, 0891-2531982. [V- 611565]

LEASE/RENT
■ 360 sq yds indp. Bungalow, 2 stored building, 2 car parking, fully furnished as per vaastu. Nr. Subba Laxmi Kalyana Mandapam, Rly. New colony. Suitable office cum Residence. ✆ 98661 73879, 89853 67855 [V-3862]

FOR LEASE
■ గొర్రెల పెంపకం కొరకు 50 ఎకరముల ఎర్ర నేల బోర్లు వసతితో 10 సం॥ల లీజుకు కావలెను. ✆ 95055 05505, 99631 11119 [B-884118]

■ WANTED SALES OFFICERS for vizg, vzm, sklm for SVS Associates DSA for HDFC Bank/Personal Loans. PT/FT commission base. 98480 48990. [V- 596890]

■ డ్రైవర్స్ కావలెను. బ్యాడ్జ్ కలిగి OBERలో పనిచేయటానికి కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఫోన్ : 80747 05725/99513 07446 [V- 596808]

■ బకాసుర రెస్టారెంటుకు అనుభవంగల South Indian, చైనీస్, తందూరి మాస్టర్స్ కావలెను. మంచి జీతం, ఫ్రీ ఫుడ్ మరియు రూం సదుపాయం కలదు. మద్దిపాలెం. Ph: 96182 80944, 83415 15100 [V- 600654]

■ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్స్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివిన అమ్మాయిలు కావలెను. SVL బ్యాంక్ లోన్స్. Ph: 93931 12203 [V- 603681]

■ మా దగ్గర పర్మినెంట్‌గా పని చేయుటకు బాధ్యతగల బ్యాడ్జి కలిగిన 30 నుండి 40 సం॥ వయస్సున్న డ్రైవర్ కావలెను. సంప్ర: 85004 91160 [V- 596884]

■ SVL బ్యాంక్ లోన్స్‌లో పనిచేయుటకు 7th to 10th చదివిన అమ్మాయిలు/ అబ్బాయిలు కావలెను. Ph: 93911 55588 [V- 603680]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (విశాఖపట్నంలో) ముసలి వారికి సేవ చేయుటకు (M/F) కావలెను. వయస్సు 20-50 సం॥. భోజనం, వసతి, మంచి జీతం. ✆ 99514 81122, 99514 91122 [V- 596902]

■ గాజువాకలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లో పనిచేయుటకు నూడిల్స్ మాస్టర్ కావలెను. కర్రీస్ పార్శిల్స్ కొరకు ఆడమనిషి కావలెను. ఫోన్ : 98851 67078/94903 63850 [V- 596888]

■ గణేష్ ఫ్యామిలీ రెస్టారెంట్‌లో వర్క్ చేయుటకు చైనీస్, ఇండియన్ కుక్ కావలెను. ఫోన్ : 90104 89660, 90598 56544, 90595 58770. [V - 611567]

BUSINESS OFFER + JOBS
నిరుద్యోగులు, ఉద్యోగులు, గృహిణులు, చిరువ్యాపారులు మీ పనులకు ఆటంకం లేకుండా ప్రతినెలా ₹ 25,000లు సంపాదించాలనుకునే ప్రతి ఒక్కరికి గొప్ప అవకాశం.
81434 27717

SBI Life
REQUIRED AGENCIES
(Your Business our Support)
Part/Full Time: S.O.'s/CA's/Tax Consultants/Teachers/Financial Advisors/Retd./VRS/House wives/ Any Other Marketing/Interested persons. (Age: 25 to 65 Years)
98496 40288 Manager Recruitment

■ మీ ఇంటి వద్దనే ఉంటూ రోజుకు 300/- రూ॥ సంపాదించండి. No - టార్గెట్, No - అకౌంట్ డిపాజిట్. Ph: 90322 23996 [V- 611678]

■ Wanted Prepaid Sales Promoters for Idea for Gajuwaka *Required 4G Handset. Contact : 89857 56475, 98486 76928 [V- 596886]

■ Reputed Company Required *Marketing Executives *Technicians *Telecallers *Canopy/Stall Promoters. very good package. 81430 09007 [V- 351]

■ డ్రైవర్ కావలెను : HCV బ్యాడ్జ్ కలిగిన 40 సీట్స్ మహేంద్ర కాలేజీ బస్సుకు ఉ॥ 7.30-సా॥5.30 వరకు, జీతం : 8,000/- పెందుర్తి ప్రాంతం వారికి ప్రాధాన్యత. ఫోన్ : 86391 82489 [V- 5798]

■ డ్రైవర్ కావలెను : LCV బ్యాడ్జ్ కలిగిన ఉ॥ 8.00 గం॥-సా॥5.00 గం॥ వరకు. డ్యూటీ కాలేజి వింగర్కు. జీతం 8 వేలు నెలకు. జ్ఞానాపురం ఏరియా వారికి ప్రాధాన్యత. ఫోన్: 86391 82489 [V- 5799]

■ A world Class Real Estate Co., Requires GMs, AGMs (M/F) & Telecaller (F) having good communication skills. Fixed Salary + Incentives. Con : B.Appa Rao, Vice President, 94406 33742. [V- 742]

■ Wanted *Telecallers(Female), * Technicians, * Delivery Boys. Vehicle Must. Salary +Incentives. R&B NH-5, Vizag. Ph :77995 93939 [V- 686]

■ కొత్తగా ప్రారంభించబడిన బ్యూటీపార్లర్ నందు పనిచేయుటకు అనుభవం గల బ్యూటీషన్ కావలెను. సంప్ర : రామాటాకీస్ జంక్షన్ ఫోన్ : 89853 08085/79975 78678 [V - 1456]

■ Hydలో 5 Star Hotelsలో క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్, సె॥గార్డ్స్, సూ॥వై॥ కావలెను. జీ॥ 9000-14000/- రూం+భోజ నం ఫ్రీ. సంప్ర: 9-3-140, Ph: 8885200700. [H-693375]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగుళూరు లో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ UPVC విండోస్ & డోర్స్ తయారు చేయుటకు టెక్నీషియన్స్ తూర్పు గోదావరి జిల్లాలో పనిచేయుటకు కావలెను. సంప్ర: 7207255599, 9677483419. [H-691402]

సినిమా వార్తల కోసం లాగ్‌ఆన్ అవ్వండి
www.sakshi.com



గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కృష్ణభక్తి సాగరం

శ్రీకృష్ణుడు.. జగన్నాథుడు.. లీలామానుష రూపుడు.. గీతాకారుడు.. సాక్షాత్తూ శ్రీమన్నారాయణుడు. అయినా సరే అతడు అల్లరి కృష్ణుడు.. కొండంత దేవుడే అయినా అమ్మ ప్రేమ కోసం మానవ రూపంలో దేవకీ నందనుడిగా అవతరించి యశోదా తనయుడిగా సంచరించి కొంటె కిట్టయ్యగా ఆటపాటలతో రేపల్లెను అలరించాడు. వేణుగానంతో మురిపించాడు. ఇది యుగాల నాటి మధుర గాథే అయినా, నేటికీ ప్రతి కృష్ణాష్టమికీ కృష్ణుడు ప్రతి నట్టింటా నడయాడతాడు. వాడవాడలా జరిగే వేడుకల్లో కొంటె కృష్ణుడు తళుక్కుమంటూనే ఉంటాడు. కృష్ణభక్తికి అంకితమైన ఇస్కాన్ విశాఖలో సాగర తీరాన నిర్వహించే వైభవోపేత కార్యక్రమాలలో ఆ బాల గోపాలుడు కేరింతలు కొట్టి మన కైమోడ్పులు అందుకుంటూనే ఉంటాడు.

సాగర్‌నగర్(విశాఖ తూర్పు) :

బాలగోపాల లీలా తరంగానికి విశాఖ సాగరతీరం మరోసారి సిద్ధమవుతోంది. ఏటా నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కోసం విశాఖ ఆత్రంగా ఎదురుచూస్తోంది. ఇస్కాన్ నేతృత్వంలో అంగరంగ వైభవంగా ఆదివారం ప్రారంభం కానున్న కార్యక్రమాల కోసం వేదిక సిద్ధమైంది. శ్రీకృష్ణ లీలామృత వర్షంలో తేలియాడడానికి ఈ ప్రాంగణం సమాయత్తమైంది. మూడు రోజుల పాటు ఈ ప్రాంగణంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనడానికి భక్తకోటి ఉత్సాహంగా నిరీక్షిస్తోంది. నగరం నలుమూలల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలి వచ్చే భక్తజనం కోసం కనువిందుగా ఈ ప్రాంతం అలంకృతమైంది. కృష్ణతత్వాన్ని ప్రచారం చేయడానికి అంకితమైన నేహాదాస్ నేతృత్వంలో ఆధ్యాత్మిక ప్రవచనాల, ప్రబోధాలతో సాగరతీరం పరవశించనుంది. ఇవి కాక ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించబోతున్నాయి.



రాధా మానస చోరుడు.. జగతికి ఆరాధ్యుడు



ఓంకార నామ స్మరణం ఊరేగింపులో భక్తులతో నేహాదాస్

ఆధ్యాత్మిక మణిహారం ఇస్కాన్ మందిరం



అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం రూ. 100 కోట్లతో నగరంలో సాగరతీరాన అద్భుత ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, పలు విశిష్టతలతో రూపుదిద్దుకుంటున్న ఈ ఆలయం మరో ఏడాదిలో అందుబాటులోకి రానుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆలయం రూపుదిద్దుకోనుంది.

ఇవీ కార్యక్రమాలు

ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీకృష్ణుని దర్శనం, 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ, సాయంత్రం 6 నుంచి 7గంటల వరకు సాంస్కృతిక పోటీలు, ఎనిమిదిన్నర వరకు అభిషేకం, 9.00 గంటలకు ఊయల సేవ, అనంతరం ప్రసాద సమర్పణ ఉంటాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మాధవ్ పాల్గొంటారు.

–నేహాదాస్

ఆధ్యాత్మిక, సేవా పరిమళాలు

అంతర్జాతీయ కృష్ణ తత్వ సమాఖ్య (ఇస్కాన్) దశాబ్దాల పర్యంతం దేశవిదేశాలలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. కృష్ణతత్వాన్ని ప్రబోధించడం ప్రధాన లక్ష్యంగా పనిచేసే ఈ సంస్థ ఆధ్యాత్మిక భావనా స్రవంతి ఉప్పొంగేలా దీక్ష వహిస్తోంది. వేల మంది సేవకులతో భక్తి భావాన్ని ప్రచారం చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించిన ఇస్కాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో పదివేల దేవాలయలున్నాయి. రెండున్నర లక్షలకు పైగా అంకితభావం గల సేవకులున్నారు. విశాఖ కేంద్రంగా సాగరతీరంలో ఏర్పాటైన ఇస్కాన్ నగరశాఖ ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఇస్కాన్ ఆధ్వర్యంలో వేలాది మంది అభాగ్యులు, విద్యార్థులు, అనాథ బాలలకు భోజన వసతిని కల్పిస్తున్నారు. ఫుడ్ రిలీఫ్ ఫౌండేషన్ పేరుతో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఈ సంస్థ నిర్వహిస్తోంది.

గంటల వ్యవధిలో రుణం మంజూరు



నచ్చినకారు ఎంపిక చేసుకోవడమే తరువాయి. దానికి కావాల్సి రుణం మా బ్యాంకు నుంచి గంటల వ్యవధిలోనే మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. అతి తక్కువ వడ్డీతో రుణం, వినియోగదారుల సౌలభ్యం కోసం ఆటోషోలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. ఆసక్తిగల వారు స్టాల్‌లో వివరాలు తెలుసుకోవచ్చు.


–రామకృష్ణ, ఆంధ్రాబ్యాంకు, ఎంవీపీ బ్రాంచ్ మేనేజర్

జయభేరి మారుతిలో రూ.60వేల రాయితీ



సాక్షి ఆటోషోలో ప్రత్యేకంగా వినియోగదారులకు రూ.60వేల వరకు రాయితీ కల్పిస్తున్నాం. రూ.3లక్షల నుంచి కారు ధరలతో అమ్మకం చేస్తున్నాం. మంచి రాయితీలను వేగ్నార్, ఆల్టో కార్లతోపాటు, ఆటోగేర్ కార్లు కె.10, వేగ్నార్‌లకు రాయితీలు అందుబాటులో వున్నాయి. – సన్నీ, జనరల్ మేనేజర్

హోండాకార్లపై గొప్ప తగ్గింపులు



ఆటో షోలో కొనుగోలు చేసే కార్లపై ప్రత్యేక తగ్గింపు అందుబాటులో వున్నాయి. వీటిలో బ్రియో కారుపై రూ.21,200లు, బీఆర్‌వీపై లక్ష, అమేజ్ కారుపై రూ.50వేలు, జాజ్‌కారుపై రూ.42లేవు తగ్గింపు ఉందన్నారు.

– జహీర్, సుందరం హోండా ప్రతినిధి

మ్యాంగో హుండాయ్‌లో ఇండిపెండెన్స్‌డే ఆఫర్లు



స్వాతంత్రదినోత్సవ సందర్భంగా మ్యాంగో హుండాయ్‌లో గొప్పతగ్గింపులు అందిస్తున్నాం. ఇయాన్, సెంటఫే కార్లపై రూ.2.50 లక్షల వరకు తగ్గింపు ఉంది. అలాగే ప్రభుత్వద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులకు ప్రత్యేక రాయితీలు అందిస్తున్నాం. స్పాట్‌లో ఫైనాల్స్‌తోపాటు, కార్ల డెలివరీ సదుపాయం ఉంది.

– కుమార్‌రాజా, జనరల్ మేనేజర్

టయోటా కార్లపై రూ.30వేలు తగ్గింపు



టయోటా కార్లపై ఆటోషోలో గొప్ప తగ్గింపు అవకాశం కల్పించాం. ఈ ఆఫర్ అప్‌టూ రూ.30 వేలు వరకు వర్తింపు ఉంటుంది. అలాగే ట్యాక్సీ కార్లకు ఎక్స్ షోరూం ధరపై 100శాతం ఫైనాన్స్ అందిస్తున్నాం. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

– ఎస్.ఎం.సూర్య, లీలాకృష్ణ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్)


బజాజ్ మాక్సిమా ఆటో కొనుగోలుపై బహుమతులు



అతి తక్కువ డౌన్ పేమెంట్‌తో.. ఆటోకొనుగోలుపై ఆఫర్‌న్నాయి. అతితక్కువ డౌన్‌పేమెంట్ రూ.27వేలు చెల్లిస్తే చాలు. ప్రతి కొనుగోలుపై గోల్డ్‌కాయిన్‌తోపాటు ఫస్ట్ సర్వీసింగ్ ఉచితంగా అందిస్తున్నాం.

– లలిత్ వంశీ, బజాజ్ జనరల్ మేనేజర్

వరుణ్ నెక్సాలో ఉద్యోగులకు రాయితీ



వరుణ్‌నెక్సాలో కార్ల కొనుగోలపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గొప్ప రాయితీని కల్పిస్తున్నాం. ఎస్‌క్రాస్, సియాజ్ కార్లపై ప్రత్యేక తగ్గింపు ఈ ఆటోషోలు అందుబాటులో ఉంది.

– శ్రీకాంత్, జనరల్ మేనేజర్

బైక్‌ల మధ్య మహిళ





- సాక్షి మెగా ఆటో షో ప్రారంభిం
- కలెక్టర్ ప్రవీణ్‌కుమార్
- వినియోగదారులను ఆకట్టుకున్న ప్రదర్శన
- నేడూ కొనసాగింపు
- అందుబాటులో సరికొత్త మోడల్

విశాఖ సిటీ/పెదవాల్తేరు(విశాఖతూర్పు):

వరుసగా నాలుగో ఏడాది 'సాక్షి' ఆధ్వర్యంలో ని వాహన ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ద్విచ నగరంలోని ప్రముఖ షోరూంలను ఒకే వేదికపైకి తీసుకి గదారులకు లేటెస్ట్ మోడళ్లను చేరువ చేస్తున్న 'సాక్షి' మె షోను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ శనివారం ప్రారంభించారు ఎంవీపీ కాలనీ వుడా గ్రౌండ్స్‌లో ఈ మెగా షో నిర్వహిస కేవలం వాహనాల ప్రదర్శనే కాకుండా ఇంటిల్ల పాదినీ సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులకు ప్రత్యేక కార్య ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ షోగా అలరిస్తోంది. ఈ షో ఆదివారం కూడా నగర ప్రజలకు కనువిందు చేయనుంది. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన 24 కార్లు, ఆటోలు, బైక్‌ల షోరూంలను కలెక్టర్ సందర్శించారు. ప్రతి షోరూంలో ఉన్న నూతన మోడళ్ల వివరాలను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అడిగి తెలుసుకున్నారు. కొన్ని కార్లు, బైక్‌లను ఆయన టెస్ట్ డ్రైవ్ చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్ మాట్లాడుతూ స్మార్ట్ విశాఖలో అన్ని రకాల వాహనాలు ఇలా ఒకే చోట కొలువుదీరడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. వాహన ప్రియులకు ఇదొక సువర్ణావకాశమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాక్షి రీజనల్ మేనేజర్ సి.అరుణ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్లు పానకాలరావు, గోపీకృష్ణ, సాక్షి బ్యూరో చీఫ్ ఉమాకాంత్, స్టాఫ్ రిపోర్టర్ పీవీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సాన్ రెడీగో కారును కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ విశాఖ మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం అదే కారును టెస్ట్ డ్రైవ్ చేశారు.





విజేతకు గిఫ్ట్ ఓచర్ అందజేస్తున్న లక్ష్మీ హుండయ్ ఆ

సాక్షి మెగా ఆటోషోలోని స్టాల్స్‌లో కొలువుదీరిన వాహనాలు





నిస్సాన్ రెడీ గో కారును మార్కెట్లోకి విడుదల చేస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్, సాక్షి బ్యూరోచీఫ్ జి.ఉమాకాంత్

ఆటో షో సూపర్

దిన

ల్స్

ర్వహించిన మెగా ఆటో షో
క్ర వాహనాల నుంచి కార్ల వరకూ
కొచ్చి వినియో
గా ఆటో
.
స్తున్నారు.
అలరించే
క్రమాలతో



యమహా ఎఫ్‌జెడ్ బైక్‌ను నడుపుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

కాలం విలువ తెలిసే వారికి ఉపయోగం

ప్రతి ఒక్కరూ నగర జీవనంలో బిజీబిజీగా గడుపుతున్నారు. కారు లేదా బైక్ కొనుగోలు చెయ్యాలంటే పది మోడల్స్ చూడాలి. నచ్చిన కలర్, మోడల్ కుదరాలంటే 10 షోరూంలైనా తిరగాల్సి ఉంటుంది. కానీ నేటి కాలంలో ఇదెంతో వ్యయప్రయాసే అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే కాలం చాలా విలువైంది. దీనికి తోడు ఈ రోజు ఒక మోడల్ ఎంపిక చేస్తే సాయంత్రానికి కొత్త మోడల్ లాంచ్ అవుతోంది. దీని వల్ల ఏది కొనాలనే విషయంపై సందిగ్ధం అలముకుంటుంది. అలాంటి వారికి 'సాక్షి' ఏర్పాటు చేసిన మెగా ఆటో షో ఎంతో ఉపయోగపడుతుంది. 24 షోరూంలు ఒకే చోట కొలువుదీరడమంటే ఆషామాషీ కాదు. ఇలాంటి మెగా ఆటో షోలు మరిన్ని ఏర్పాటు చెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

– ప్రవీణ్‌కుమార్ ,కలెక్టర్



రేషన్ హెడ్ ప్రసాద్‌బాబు

గంటకో గిఫ్ట్

సందర్శకులను ఉత్సాహపరిచేందుకు సాక్షి ఆటో షోలో గంటకో గిఫ్ట్ అందించారు. దీనికోసం సందర్శకులకు ఎంవీఆర్ ఫిల్ అండ్ డ్రాప్ బాక్స్‌లో సందర్శకులు వేసిన వాటిని డ్రా తీశారు. ఈ డ్రాలో విజేతకు గిఫ్ట్ వోచర్‌ను లక్ష్మీ హుండాయ్ ఆపరేషన్ హెడ్ ప్రసాద్‌బాబు అందించారు. ఈకార్యక్రమానికి వ్యాఖ్యతగా వీటీమ్ ఎండీ వీరుమామా వ్యవహంచారు.

సరికొత్త ఆఫర్లు.. న్యూ మోడల్స్

తొలిరోజు శనివారం ఆటో షోకు విశేష స్పందన లభించడంతో ప్రముఖ కంపెనీల డీలర్లు, షోరూం అధినేతలు వాహన కొనుగోలుదారులకు మంచి ఆఫర్లు ప్రకటించారు. కొత్త స్కూటర్లతో పాటు 120 నుంచి 700 సీసీ సామర్థ్యం ఉన్న బైక్‌లు, స్పోర్ట్స్ బైక్‌లు అదేవిధంగా మార్కెట్లోకి కొత్తగా విడుదలైన కార్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొత్త మోడళ్ల కార్లకు టెస్ట్ డ్రైవ్ సదుపాయం కల్పించడంతో వాహన ప్రియులు వాటిని స్వతహాగా డ్రైవ్ చేసి కొత్త అనుభూతి పొందారు. ఈ ఆటో షోలో నగరంలోని ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీలు పాల్గొన్నాయి. కంటిపూడి నిస్సాన్, శ్రీ శ్రీనివాసా యమహా, వరుణ్‌మోటార్స్, నెక్సా వరుణ్ మోటార్స్, లక్ష్మి హుండాయ్, జయభేరీ మారుతీ, జయభేరీ నెక్సా, రెనాల్ట్ వైజాగ్, మ్యాంగో హుండాయ్, వరుణ్‌బజాజ్, శ్రీ శివ శంకర హీరో, నియోన్ మోటార్స్, ఆటోమోటివ్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్, శివశంకర మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆలివ్ టీవీఎస్, హోండా విశాఖపట్నం, విష్ణు హోండా, స్కోడా మహావీర్ గ్రూప్‌ల సరికొత్త మోడల్స్‌ను 24 స్టాల్స్‌లో ఏర్పాటు చేశాయి.



ఆంధ్రా బ్యాంక్ డీజీఎంతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



మోపెడ్‌ను పరిశీలిస్తున్న వాహనదారులు

విశాఖ సిటీ | ఆదివారం | ఆగస్టు | 13 | 2017 సాక్షి

కుడి ఎడమైతే



ఇటలీ క్రీడాకారిణి కరోలినాది ఎడమ చేతివాటం క్రీడాకారిణి కావడంవల్ల తాను రెండో స్థానంలో నిలిచానని సాక్షాత్తూ ప్రపంచప్రఖ్యాత గాంచిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు చెప్పింది. ఎనభై ఏళ్లొచ్చినా నిరంతర నూతన విజయాలతో ముందుకు సాగుతున్న అమితాబ్‌ది ఎడమచేతి రాతే. రైట్ హ్యాండ్‌తో సెంచరీలు కొట్టిన సచిన్ రాసేది ఎడమచేతితోనే... లెఫ్ట్‌హ్యాండర్స్‌లో సృజనాత్మక శక్తి ఉంటుంది...వీరిలో సమర్థత. నిర్ణయాలు వెనువెంటనే తీసుకోగల స్వభావాలు ఉంటాయని చాలా మంది నమ్ముతారు. ఎడమ చేతివాటం మంచిదని అధ్యాపకులే సంతోషిస్తుంటారు. అన్నిరంగాల్లో ముందంజలో ఉంటారంటారు. ఇలాంటి వారి మెదడులో సూర్యశక్తి బాగా పనిచేస్తుందని యోగనిపుణులు సైతం చెబుతున్నారు.

– గోపాలపట్నం (విశాఖపశ్చిమ)
– సాగర్‌నగర్ (విశాఖ-తూర్పు)

- ఎడమ చేతిరాతలోనూ ఆత్మవిశ్వాసం
- అన్నిరంగాల్లో రాణింపు




కుడి ఎడమైతే పొరబాటు లేదోయ్.. ఓడిపోలేదోయ్ అని ఓ సినీ కవి అన్నట్టుగా ఎడమ చేతివాటానికి పదునెక్కువనే చెప్పాలి. ఈ చేతి రాత అందంతోపాటు ఆకర్షణీయంగానూ ఉంటుంది. కానీ పిల్లలు ఎడమ చేత్తో రాస్తే అదేదో నేరమన్నట్టుగా తల్లిదండ్రులు వారిస్తారు. కొంత మంది మరింత కఠినంగా వ్యవహరించి పిల్లలను దండిస్తారు. నిజానికి ఎడమ చేత్తో రాసే వారిలో ఎందరో ప్రముఖులు ఉన్నారు. ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించారు. అత్యున్నత స్థాయిలో ఉపాధి అవకాశాలు పొందినవారూ ఉన్నారు.

ఆపరేషన్లూ లెఫ్ట్ హ్యాండ్‌తోనే...

చిన్నతనంలో కుడి చేత్తోనే అక్షరాభ్యాసం చేయించినా ఎందుకో మరి ఎడమచేతి రాతే అలవాటయింది. తర్వాత ఎంఎస్ చేసి డాక్టర్నయ్యాను. ఎన్నో ఆపరేషన్లు ఎడమచేతితోనే చేశాను. ఎడమ చేతి వాటం ఉన్నవారికి కొన్ని అసౌకర్యాలు ఉంటాయి. కుడి చేతివైపే చాలా పనులకు అనుకువగా ఉంటుంది. అయినా సరే ఎందుకో ఎడమ చేతి వాటం అలవడింది. టెన్నిస్ కూడా ఎడమ చేత్తోనే ఆడతా. ఎడమ చేతి వాటం ఉన్న వారికి సిరి కలిసొస్తుందన్న కోణంలో గమనించలేదు. మన ఆలోచనా విధానం బట్టే అభివృద్ధి ఉంటుంది. ఎడమచేతివాటం అలవాటయిన పిల్లలపై తల్లిదండ్రులు లేనిపోని వత్తిడి తెచ్చి మార్పు చేయకూడదు.

– డాక్టర్ కె.సూర్యనారాయణ, గోపాలపట్నం





ఇటీవల ఏజెన్సీ పాడేరు నియోజకవర్గ పర్యటనలో ఎడమ చేతితో భోజనం చేస్తున్న రూరల్ ఎస్పీ రాహుల్‌దేవ్

రాయడం, తినడం కూడా..

చిన్నప్పటి నుంచి ఎడమ చేతి అలవాటు. దీనివల్ల ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు లేవు. రాయడం, తినడం కూడా ఎడమ చేతితోనే చేస్తాను. ఊహ తెలిసినప్పటి నుంచి ఎడమ చేతికి అలావాటు పడిపోయాను. వృత్తి రీత్యాకూడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. అంతా మంచిగానే ఉంది.

– రాహుల్‌దేవ్ శర్మ, ఎస్పీ, విశాఖపట్నం

నాన్నను అనుకరించి



చిన్నతనంలో కుడి చేత్తో రాసే అలవాటుండేది. అయితే మా నాన్న కామోజీ ఉపాధ్యాయుడు. నాన్నలా నేనూ మాస్టారు కావాలని నాన్నను అనుకరించేవాణ్ని. కుడి ఎడమ చేతులతో రాత రాసే అలవాటుండేది. తర్వాత తర్వాత ఒక్క ఎడమ చేతిరాతే అలవాటయింది. నాన్నలాగే నేనూ మాస్టార్నయ్యాను. ఎడమ చేతిరాత అలవాటున్నవారు ఆలోచనాపరులుగా ఉంటారని నమ్మకం.

-బి.రాజారావు, ప్రధానోపాధ్యాయుడు, నరసింహనగర్

బౌలింగ్ చేశానంటే..


క్రికెట్ అంటే చాలా ఇష్టం. ఎడమచేతితో బ్యాటింగ్, బౌలింగ్ చేశానంటే చాలు గేమ్‌లో హడల్. ప్రస్తుతం ఆనందపురం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తున్నాను. ఎండాడ యువసేన యూత్ తరపున క్రికెట్ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో జట్టు విజేతగా నిలిచింది. యువసేన యూత్ జట్టులో నా లెఫ్ట్‌హ్యాండ్ ఆట జట్టుకు దోహదపడిందని కోచ్ తోపాటు తోటి క్రీడాకారులు అభినందించారు.



– మింది వెంకట రమణ, కానిస్టేబుల్, ఎండాడ యువ సేన యూత్




ముత్యాల్లాంటి ఎడమ చేతి రాత..


I started writing with left hand From my Childhood onwards. I was so happy to write with left hand. And I have an interest to write with left hand and my teachers were happy for that as they considered it as a talent but my friends use to comment on me but I didn't take them to consideration I due to my self confidence continued. That very thankfull to god because he give me a chance to be a left hand writer. First I felt very bad as a left hand writer. After than that I felt very happy be a left hand writer. And very proud to be a left hand writer.

Gandi · yamini Lakshmi
MPCS-A (BSc) computers
Roll - 55

గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం ఎడమ చేతి వాటం దినోత్సవం నిర్వహించారు. ఎడమ చేతివాటంతో నోట్సులు, పరీక్షలు రాసే బాలబాలికలను విద్యార్థులకు పరిచయం చేశారు. ఎడమచేతిరాత అలవాటు ఉన్న బాలికలు నైపుణ్యాలను ముత్యాల్లాంటి రైటింగ్ స్కిల్స్‌తో ప్రదర్శించారు. వీరిని ప్రిన్సిపాల్ కె.మురళీమోహన్‌రావు ప్రశంసించి బహుమతులు అందజేశారు.

మాది లెఫ్ట్‌హ్యాండ్ వారసత్వం



ఎడమచేతిరాత మాకు వారసత్వమయింది. మా అన్నయ్య ప్రముఖ వ్యవసాయశాస్త్రవేత్త పీవీ జగన్నాథరావుది, నాదీ ఎడమచేతి రాతే. ఇపుడు నా కొడుకు పన్నీసాయిప్రణితే అదే అలవాటయింది. మాకు ఇది సెంటిమెంటుగా బాగుంది. చిన్నపుడు కుడి చేతిరాతకు ప్రయత్నించినా అబ్బలేదు. ఎడమచేతిరాత అదృష్టంగా భావిస్తాను.

-పి.ఈ.ఎస్.ఎన్.మూర్తి, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి, గోపాలపట్నం

ఏ పనైనా ఎడమచేత్తోనే..

రాయడం మొదలుకొని వంటపనుల వరకూ ఏ పనైనా లెఫ్ట్‌హ్యాండ్‌తో చేయడం, అలవాటైంది. చిన్నప్పుడు లెఫ్ట్‌హ్యాండ్‌తో రాసే టీచర్ నన్ను చాలా ఎంకరేజ్ చేశారు. ఇంట్లో కూడా ప్రోత్సహించారు. విజయనగరంలో డిగ్రీ చదువుతున్న సమయంలో క్లాస్ అందరికంటే నా చేతి రాతే బాగుందని టీచర్లు అభినందించేవారు.



–ఎం. దేవి సంతోషికుమారి, విశాలాక్షినగర్ సంజీవినగర్ కాలనీ

అక్షరాభ్యాసం నుంచే

చిన్నప్పుడు అక్షరాభ్యాసం చేసినప్పటి నుంచి లెఫ్ట్‌హ్యాండ్‌తోనే అక్షరాలు నేర్చుకున్నా. ప్రస్తుతం ఆంధ్రాయూనివర్సిటీలో ఎమ్మెస్సీ న్యూక్లియర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. ఎడమచేతితోనే అన్నీ రకాల డ్రాయింగ్, రైటింగ్, ఇతర పనులు స్పీడ్‌గా చేయగలను. కుడిచేయి ఉపయోగించడం చాలా తక్కువ. ఎడమ చేతి రాత మూలంగా ఏనాడు ఇబ్బంది పడలేదు.

-కె. రవితేజ, ఎమ్మెస్సీ, ఏయూ, విశాలాక్షినగర్



లెఫ్ట్‌హ్యాండ్ ఈజ్ మై గుడ్‌లక్

చినవాల్తేరు కోటక్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్నా. ఎడమచేతి వాటమే నాకు అదృష్టంగా మారిందని డాడీ, మమ్మీ అంటుంటారు..చిన్న చిన్న కవితలు, డ్రాయింగ్ లెఫ్ట్ హ్యాండ్‌తోనే గుండ్రంగా వేస్తాను. ఎడమ చేతి వారికి కుడిపక్కన మెదడు చురుకుగా పనిచేస్తుంది. దీంతో ఎలాంటి విషయాన్ని అయినా పరిష్కరించే అవకాశం ఉంటుందని టీచర్ చెబుతుంటారు.

–బందిలి దేవిడ్ బూన్, 6వ తరగతి, చినవాల్తేరు



చిన్నప్పటి నుంచి

నాన్న వారసత్వం నాకు వచ్చింది. నా చిన్నప్పటి నుంచీ ఎడమ చేతిరాతే అలవాటయింది. పెద్దయ్యాక టైలరింగ్‌లో కటింగ్ పని ఎడమచేయే. క్రికెట్ ఆటలో నాది ఎడమ చేతి బ్యాటింగ్, బౌలింగ్. అందుకే నాస్నేహితులు నా కోసం లెఫ్ట్‌హ్యాండర్‌గా ప్రత్యేకంగా చెబుతుంటారు.

–దాసరిశ్రీను,టైలర్, ప్రహ్లాదపురం



శాంతిస్థాపనలో యువతే కీలకం

- కలెక్టర్ ప్రవీణ్ కుమార్
- ఘనంగా అంతర్జాతీయ యువ జనోత్సవం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్



బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): సమాజంలో శాంతి స్థాపనకు యువతే కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వుడా చిల్డ్రన్ ఏరీనాలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ యువజనోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అభ్యసించాలని అప్పుడే దేశ ప్రగతికి దొహదపడగలరన్నారు. మానవ వనరుల అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని, దీనికోసం ప్రభుత్వాలు కూడా అనేక పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. యూత్ చెడు మార్గాల వైపు మల్లకుండా క్రమశిక్షణతో మెలిగి తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ సృజన మాట్లాడుతూ శాంతి దూతలుగా యువతను చూడాలనేదే అంతర్జాతీయ యువజన దినోత్సవం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు అవార్డుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యువజన సర్వీసుల శాఖ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం యువతీ యువకులు చేసిన నృత్యాలు, నాటికలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి సిరి, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్, ఏయూ ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్ ఏడీ పాల్ పాల్గొన్నారు.



ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు


ర్యాలీలో పాల్గొన్న వీసీ నాగేశ్వరరావు, విద్యార్థులు

ఏయూ వీసీ జి.నాగేశ్వరరావు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని, మంచి లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలని ఏయూ వీసీ జి.నాగేశ్వరరావు యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఏయూ నుంచి వుడా చిల్డ్రన్ ఏరీనా వరకు సాగిన ఈ ర్యాలీను వీసీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తును నిర్దేశించే విధంగా ఉండాలని, ఎటువంటి చెడు అలవాట్లకు బానిస కాకుడదని ముఖ్యంగా డ్రగ్స్, తీవ్రవాదం వైపు కన్నెత్తి కూడా చూడకూడదని హెచ్చరించారు. యువత శాంతికి రాయబారులుగా మారి ప్రపంచ శాంతికి తోడ్పడాలని కోరారు. విద్యార్థులు 'మేమే యువత–మేమే భవిత, యువశాంతి–ప్రపంచ శాంతి' అని నినదిస్తూ ర్యాలీ సాగించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సమన్వయ కర్త ప్రొఫెసర్ ఎన్‌ఏడీ పాల్, జిల్లా యువజన శాఖ అధికారి సిరి తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెంచాలి


డాక్టర్ పి.శ్రీరామ్ నవీన్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): అవయవదానంపై ప్రజలకు తగిన విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మైక్యూర్ ఆస్పత్రి నెఫ్రాలజిస్ట్ శ్రీరామ్ నవీన్ అన్నారు. ఆదివారం అవయవదానం దినోత్సవం సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. మన దేశం అవయదానంలో చాలా వెనకబడి ఉందన్నారు. సరైన అవగాహన లేకపోవడం.. అవయవదానం చేస్తే నరకానికి వెళ్తారనే మూఢనమ్మకాల వల్ల ప్రజలు అవయవదానానికి వెనుకాడుతున్నారన్నారు. గుండె, కిడ్నీ, కాలేయం, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, కళ్లను దానంగా ఇవ్వొచ్చన్నారు. ఒక్కొక్కరు కనీసం 8 మందికి తన అవయవాలను దానం చేసే అవకాశం ఉందని, తద్వారా 8 కుటుంబాలను ఆదుకోగలరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మైక్యూర్ ఆస్పత్రిలో అవయదానం చేసిన వారికి, అలాగే మరణానంతరం అవయదానానికి అంగీకరించిన వారికి ఘనంగా సన్మానం చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మరణానంతరం అవయదానం చేస్తామని అంగీకరించాలని కోరారు.

విమానాశ్రయంలో సీఎం లాంజ్ పనుల పరిశీలన


లాంజ్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి

గోపాలపట్నం(విశాఖ పశ్చిమ): విశాఖ విమానాశ్రయంలో జరుగుతున్న ముఖ్యమంత్రి లాంజ్ నిర్మాణ పనులను శనివారం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, విమానాశ్రయ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి పరిశీలించారు. ఇక్కడ లాంజ్‌కి అనుసంధానంగా సందర్శకుల గది, రాకపోకలకు రోడ్డు, మధ్యలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నెలాఖరుకల్లా ఈ పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే తుప్పలు, డొంకలు లేకుండా గోతులను పూడ్చి, మొక్కలు నాటించాలని వుడా డీఎఫ్‌వో రామ్మోహన్‌కు సూచించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ లక్ష్మీనారాయణ, ఎన్‌టీపీసీ అధికారులు పాల్గొన్నారు.

15, 16 తేదీల్లో జన్మాష్టమి వేడుకలు


మాట్లాడుతున్న యదురాజ దాస్, చారుగోపాల దాస్

అల్లిపురం (విశాఖ దక్షిణం): శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను 15, 16 తేదీల్లో ఎంవీపీ కాలనీలోని ఆళ్వార్‌దాస్ మైదానంలో నిర్వహిస్తున్నట్టు హరే కృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులు యదురాజ దాసు, చారుగోపాల దాసు తెలిపారు. శనివారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండురోజుల కార్యక్రమాల గురించి వివరించారు. తొలిరోజు ఉదయం ఆరున్నరకు ప్రాతఃకాలార్చన, అభిషేకం, రాత్రి పది గంటలకు రెండో అభిషేకం, మర్నాడు ఉదయం ప్రాతఃకాలార్చన తర్వాత దేశంలోని 108 నదులనుంచి సేకరించిన జలాలతో అభిషేకం జరుగుతాయని తెలిపారు. ఈ అభిషేక కార్యక్రమాల్లో పాల్గొనడానికి www.harekrishnavizag.org/Register ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. హరినామ జప యజ్ఞం పేరున హరేకృష్ణ మూలమంత్ర జపంలో భక్తులు పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఎనిమిదిన్నర నుంచి దర్శనాలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. ప్రఖ్యాత కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

నైపుణ్యంతో కూడిన విద్య అవశ్యం

- కాస్మిక్ రే రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ టకాకి కజిత
- ఘనంగా గీతం వ్యవస్థాపక దినోత్సవం


గీతం పౌండేషన్ అవార్డును కజితకు అందజేస్తున్న మూర్తి

సాగర్‌నగర్ (విశాఖ–తూర్పు) : విద్యార్థులు శాస్త్ర విజ్ఞానానికి గల ప్రాధాన్యాన్ని గుర్తించి, నైపుణ్యతతో కూడిన విద్యను అభ్యసించాలని కాస్మిక్ రే రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా. టకాకి కజిత సూచించారు. గీతం విశ్వవిద్యాలయం 37వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక పురస్కారం గీతం ఫౌండేషన్ అవార్డుతోపాటు రూ. 10 లక్షల నగదును గీతం అధ్యక్షుడు ఎంవీవీఎస్ మూర్తి టకాకి కజితకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంవీవీఎస్ మూర్తి మాట్లాడుతూ బోధన, పరిశోధన ద్వారా వర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో నిలపాలన్నది తమ లక్ష్యమన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ టాకాకి కజిత గీతం ఫౌండేషన్ అవార్డుతో సత్కరించడం వర్సిటీకి లభించిన గౌరవంగా అభివర్ణించారు. గీతం చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో స్వదేశీ భావనను పెంచటానికి గాంధీ మార్గం ద్వారా కృషి చేస్తున్నామన్నారు. వీసీ ఎం.ఎస్. ప్రసాదరావు మాట్లాడుతూ గీతం వర్సిటీ దేశవ్యాప్తంగా ఉన్నత విద్యారంగంపై తన ముద్ర వేసిందన్నారు. కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి టకాకి చేతుల మీదుగా అవార్డులను అందించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు కె. గంగాధరరావు, కె. శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ఎం. పోతరాజు, ప్రొఫెసర్లు ఎన్. శివప్రసాద్, పి.వి.శివపుల్లయ్య, యూజీసీ వ్యవహారాల డైరెక్టర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు




చినుకు పడితే చిక్కులే!

ఆనందపురం :

చినుకు పడితే చాలు మండలంలోని పలు గ్రామాల రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. వాటిపై కనీసం నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి నెలకుంటోంది. ఏటా గ్రామీణ రోడ్ల అభివృద్ధికి లక్షలాది రూపాయిలు వెచ్చిస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా ఫలితం కాన రావడం లేదు. పార్లమెంటు, శాసన సభ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఉపాధి హామీ పథకం ఇలా అన్ని నిధులను గ్రామీణ రోడ్ల అభివృద్ధికి మంచినీటి ప్రాయంలా ఖర్చు పెడుతునే ఉన్నారు. కానీ పనుల్లో నాణ్యత లోపించడంతో ఏడాది తిరగక ముందే వేసిన రోడ్లు కొట్టుకు పోతున్నాయి. దీంతో వర్షాకాలం వస్తే చాలు గ్రామీణ ప్రాంతాల వారు ఎప్పటి లాగే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని గొట్టిపల్లి, వేమగొట్టిపాలెం, గిడిజాల-లక్ష్మీదేవి పేట, దొంతలవారి కళ్లాలు, చందక, బోని తదితర గ్రామాల రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయి.గోతులతో దర్శనమిస్తున్నాయి.



దొంతల వారి కళ్లాలు వద్ద రోడ్డు పరిస్థితి



బోని రోడ్డు వద్ద ఏర్పడిన పెద్ద గొయ్యి



గోతులమయంగా వేమగొట్టిపాలెం ప్రధాన రోడ్డు



గిడిజాల-లక్ష్మీదేవి పేట రోడ్డు దుస్థితి

పాలకుర్తికి నివాళి

భీమునిపట్నం: ఇక్కడ మంత్రి గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం వద్ద శనివారం టీడీపీ సీనియర్ నాయకుడు పాలకుర్తి రాంబాబు ప్రథమ వర్ధంతి సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. రోగులకు రొట్టెలు, పాలు అందించారు. ఇందులో భీమిలి, తగరపువలస పట్టణ పార్టీల అధ్యక్షులు గంటా నూకరాజు, కొప్పల రమేష్, రవ్వ వెంకటరావు బి. నీలకంఠం, చిలక నర్సింగరావు, కోసూరి రాంబాబు పాల్గొన్నారు.

నేడు వినోద కార్యక్రమాలు

పీఎంపాలెం: వారాంతపు వినోద కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శిల్పారామం(జాతర)లో అక్కయ్యపాలేనికి చెందిన క్రి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు జాతర వర్గాలు తెలిపాయి. ప్రజలు ఈ కార్యక్రమాలను తిలకించాలని కోరారు.

వినాయక ఉత్సవ రాట ఏర్పాటు



ఉత్సవ రాట ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు

మధురవాడ: గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహణకు జీవీఎంసీ 5వ వార్డు వాంబేకాలనీలో ఉత్సవరాట ఏర్పాటు చేశారు. వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ముహూర్తపు రాట ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, కాలనీ నాయకులు ఎల్లాజీ, మహేశ్వరరావు, వైద్యుడు కాంతారావు, పోలరాజు, రాజు, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ 5వ వార్డు కార్యవర్గంలో మార్పులు

మధురవాడ:

బీజేపీ జీవీఎంసీ 5వ వార్డు కార్యవర్గంలో పలువు మార్పులు చోటు చేసుకున్నాయి. శనివారం వార్డు అధ్యక్షుడు బండారు అనీల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో మార్పులు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పడమట భవాని, జి. అప్పారావు, జి.లక్ష్మిలు, ప్రధాన కార్యదర్శి-2 గా కొత్తల అరుణ్‌ప్రసాద్, కోశాది కారిగా గుడివాడ వెంకటరామయ్య, కార్యదర్శులుగా గండేటి చంద్రమోహన్, ఎన్. వెంకటరమణలు ఈ కార్యవర్గంలో కొత్తగా చేరినట్టు ప్రధాన కార్యదర్శి ఘండికోట పవన్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నగర ఉపాధ్యాక్షుడు కూడూరు సంజీవరావు, నగర కార్యవర్గ సభ్యుడు మల్లువలస జగదీశ్వరరావు, ఎం. ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి చరమగీతం పాడాల్సిందే!

- ప్రభుత్వంపై మండిపడ్డ మహిళలు
- సుభాష్‌నగర్‌లో గడపగడపకు వైఎస్సార్

సాగర్‌నగర్: తెలుగు దేశం పార్టీకి ఇక చరమగీతం పాడడం తప్పదని వైఎస్సార్‌సీపీ భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ధ్వజమెత్తారు. జోన్ పరిధిలోని ఆరో వార్డు సుభాష్‌నగర్ కాలనీలో శనివారం గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమం నిర్వహించారు. ఏ గడపకు వెళ్లిన చంద్రబాబు ప్రజలకిచ్చిన బూటకపు వాగ్దానాలపై మహిళలంతా విస్మయం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను విస్మరించి చంద్రబాబు ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని విమర్శించారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పుణ్యమాని నేడు మా పిల్లలు ఇంజినీరింగ్ చదువుకుని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని జక్కంపూడి సీతాలు అనే మహిళ వివరించారు. ఆరో వార్డులో మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని మహిళలు వాపోయారు. డబ్బులు ఇచ్చిన వారికే ఇక్కడ ఇళ్ల పట్టాలు ఇచ్చారని ఓ నిరుపేద మహిళ ఆవేదన చెందారు.

జగనన్నను ముఖ్యమంత్రిని చేద్దాం..



నవరత్నాల గురించి మహిళలకు వివరిస్తున్న విజయనిర్మల

రాబోయే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తేనే ప్రజలు కష్టాలు తీరుతాయని, ఆయన మాటే నవరత్నాల మూటని విజయనిర్మల ప్రజలకు వివరించారు. ఇంటింటికి తిరుగుతూ నవరత్న పథకాలను వివరించారు. వార్డు అధ్యక్షుడు లొడగల రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుడ్లపోలిరెడ్డి, ఉప్పులూరి గోపి, సుంకరి హరిబాబు, లొడగల అప్పారావు, ఉప్పులూరి జయబాబు, కె.వెంకటేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు పి. లక్ష్మికళ, వార్డు అధ్యక్షుడు గుడ్ల రమణ పాల్గొన్నారు.

కార్మికుల నిరవధిక దీక్షలు ప్రారంభం



వాహనాలకు అడ్డంగా కూర్చున్న కార్మికులు

మధురవాడ: కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారంలో యాజమాన్యం మొండిగా వ్యవహిరిస్తుందని సీఐటీయూ మధురవాడ జోన్ ప్రధాన కార్యదర్శి డి. అప్పలరాజు అన్నారు. శనివారం అపర్ణా రెడీ మిక్స్ వద్ద యాజమాన్యం వైఖరికి నిరసనగా కార్మికులు చేపట్టిన నిరవదిక దీక్షలు ఆయన ప్రారంభించారు. ఇక్కడ ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను అన్యాయంగా పనులు నుంచి తొలగించి వేరే రాష్ట్రాలకు చెందిన వారిని తీసుకువచ్చి పనిచేయించడం తగదన్నారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించినందుకు మరో 8 మందిని పనులు నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి న్యాయమైన కోర్కెలు సాధించే వరకూ ఈ పోరాటం సాగుతుందని చెప్పారు.

పనుల అడ్డగింత: వీరు శాంతి యుతంగా నిరసన చేపడుతుండగా వాహనాలు బయటకు తీసే ప్రయత్నం చేయడంతో అడ్డకున్నారు. కార్మికులు గేటుకు అడ్డంగా కూర్చుని నిరసన తెలిపారు. దీంతో వాహనాలు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. కార్యక్రమంలో సిటు అధ్యక్షుడు రాజ్‌కుమార్, యూనియన్ నాయకులు ఎస్. దాలినాయుడు, జె.శ్రీను, ఎస్.నరసింగరావు, కె.శ్రీను, బాబు, ఆరోగ్యం, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల దిష్టిబొమ్మ దహనం



దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మధురవాడ: కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఉపాధి, విద్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌లు చేపడుతున్న లాంగ్ మార్చ్‌పై మతోన్మాద శక్తులు చేసిన దాడికి నిరసనగా ఆయా సంఘాల నాయకులు మతోన్మాద శక్తుల దిష్టిబొమ్మను దహనం చేశారు. శనివారం మధ్యాహ్నం మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద వీరు ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ దిష్టిబొమ్మను తగులబెట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ బీజేపీ హామీలు అములు, ఉపాధి, విద్య పరిరక్షణ కొరకు కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు చేపట్టిన 'లాంగ్ మార్చ్' పై మధ్య ప్రదేశ్ ఇండోర్‌లో నిర్వహించిన బహిరంగ సభపై ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, బీజేపీ గుండాలు దాడిచేడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. కార్యక్రమంలో ఆ సంఘాల నాయకులు ఈశ్వరావు, త్రినాథ్ రాజు, సాయి పాల్గొన్నారు.

యువతరం దేశానికి సంపద

ఏయూ క్యాంపస్: యువతరం దేశానికి సంపదగా నిలవాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం ఏయూ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) నిర్వహించిన ప్రపంచ యువజనుల దినోత్సవ ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్.. విద్యార్థుల్లో సేవాభావాన్ని, సమాజంపై సానుకూల దృక్పథాన్ని కలిగిస్తుందన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లతో, జ్ఞానమే సంపదగా రాణించాలని ఆకాక్షించారు.

కళాకారులను ప్రోత్సహించరూ



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న కళాకారుల సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు

- ఇళ్లు, ఇతర సదుపాయాలు కల్పించాలి
- ఉత్తరాంధ్ర రంగస్థల కళాకారుల సంక్షేమ సేవా సంఘం ప్రతినిధుల డిమాండ్

అల్లిపురం(విశాఖ దక్షిణ): కళాకారుల సమస్యలు పరిష్కరించాలని ఉత్తరాంధ్ర రంగస్థల కళాకారుల సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ముఖ్య సలహాదారు కురుటి సత్యంనాయుడు, అధ్యక్షుడు బడే శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ కళాకారులకు బస్సు, రైల్లో ప్రయాణించేందుకు రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు. వృద్ధ కళాకారులకు ఫించను సౌకర్యం కల్పించాలని, అతి నిరుపేద కళాకారులకు ఇళ్ల స్థలాలు, వాంబే, రాజీవ్‌గృహకల్ప ద్వారా గృహ వసతి కల్పించాలని కోరారు. తద్వారా ప్రాచీన కళల పరిరక్షణకు చేయూత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. పౌరాణిక కళాకారులు తెల్లవార్లు ప్రదర్శనలు ఇవ్వరాదంటూ పోలీసులు విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలని కోరారు. సమావేశంలో సంఘం కార్యదర్శి వంకాయల మారుతీప్రసాదరావు, గంటా అప్పలనాయుడు, వై.గోపాలరావు, దండు నాగేశ్వరరావు, చిన్నారెడ్డి, ఉప్పాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

లోతుగా సిట్ విచారణ

పరదేశిపాలెం 156లోని పలు సబ్ డివిజన్లపై ఆరా



విచారణ నిర్వహిస్తున్న అధికారులు

మధురవాడ(భీమిలి): విశాఖ రూరల్ మండలం పరిధిలోని జీవీఎంసీ 4వ వార్డు కొమ్మాది ఓ జోన్ వ్యాలీలో భూములపై సిట్ అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నారు. పరదేశిపాలెం సర్వే నెంబరు.156లో 1నుంచి 8 సబ్‌డివిజన్ పరిధిలో 21.10 ఎకరాల భూమి ఉన్న విషయం విదితమే. ఇందులో ఓ మాజీ సైనికుడు, మరో సంసకు కేటాయించిన భూములు తప్పా మిగిలినవి అన్నీ అమ్మకాలు, సేద్యం చేయని కారణంగా కేటాయింపులు రద్దు అయినట్టు తహసీల్దారు భాస్కరరెడ్డి శుక్రవారమే ప్రకటించారు. దీనిపై మరింత లోతుగా విచారణ చేస్తామన్నారు. ఈ మేరకు శనివారం ఇక్కడ విశాఖ రూరల్ మండలం ఆర్ఐ కె.యశస్విని ఆధ్వర్యంలో వీఆర్వో కె. అప్పారావు తదితరులు విచారణ చేపట్టారు. అయితే 156/1లో సత్యాల చిన్నప్పయ్య 156/2లో సత్యాల పోతయ్యలకు సుమారుగా 4 ఎకరాలు కేటాయించడం తర్వాత వారు ఓ టీడీపీ నేతకి విక్రయం అతని నుంచి మరో వ్యక్తికి అమ్మగా వారు వుడా ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చారు. అందుకు ప్రతిగా వారికి వుడా రుషికొండ వద్ద రెండు ప్లాట్లు కేటాయించినట్టు తెలు స్తోంది. అయితే ఓ జోన్ వ్యాలీ వ్యవహారం అంతా టీడీపీ నేతలు, వారి బినామీల కనుసన్నల్లోనే జరిగింది. దీంతో కొంత మంది చోటా నాయకుల తలరాతలే మారిపోయాయి. మరికొంత మంది అయితే ఇక్కడ పట్టాలు కాలిపోయాయని కూడా చెబుతున్నారు. ఇందులో వాస్తవం ఎంతన్నది కూడా వెలికి తియ్యాలి. మరో సబ్ డివిజన్ 156/4లో ఒకప్పుడు కేటాయింపు చేసిన పిళ్లా అచ్చన్నకు చెందిన ముగ్గురు కుమారులు, కుమార్తె వేర్వేరుగా తాము, అంటే తాము వారసులమని ఇక్కడకు వచ్చారు. వీరి పంచాయతీని అధికారులు బుధవారం నాటికి వాయిదా వేశారు.156/5లోని భూమి పిళ్లా సత్యనారాయణ వారసులదని వచ్చారు. అయితే ఇక్కడ భూములు సుమారు 1970 ప్రాంతంలో కేటాయింపులు జరిగితే ఇంత వరకు ఎందుకు సేద్యం చెయ్యలేదు. పైగా ఎన్ని చేతులు మారాయి అన్నది పెద్ద ప్రశ్న. ఏది ఏమైనా మరింత లోతుగా విచారణ జరిపితే మరిన్ని విషయాలు బయట పడతాయని, కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి రక్షణ సాధ్యం అవుతుందని పలువురు అంటున్నారు.

ముగిసిన ‘సిట్’ కస్టడీ

తిరిగి సెంట్రల్ జైలుకు రామారావు

సాక్షి, విశాఖపట్నం : భీమునిపట్నం మాజీ తహసీల్దార్ బీటీవీ రామారావును తిరిగి సెంట్రల్ జైలుకు పంపించారు. ఐదు రోజుల సిట్ కస్టడీ ముగియడంతో కోర్టు ఆదేశాల మేరకు సరెండర్ చేశారు. నాలుగు రోజుల పాటు రామారావును సిట్ ప్రత్యేక బృందం విచారించింది. మాన్సాస్ భూముల కబ్జా వ్యవహారంతో పాటు భీమునిపట్నం మండలంలో జరిగిన వివిధ భూ కబ్జాలు, రికార్డుల ట్యాంపరింగ్‌కు సంబంధించి కీలక సమాచారాన్ని రామారావు నుంచి రాబట్టారు. తనకు ప్రాణహాని ఉందని, బయటకొస్తే అధికార పార్టీ నేతలు అంతమొందించే అవకాశం ఉందంటూ సిట్ అధికారుల వద్ద ఆందోళన వ్యక్తం చేసిన రామారావు వివిధ కేసుల్లో తనకు తెలిసిన సమాచారాన్ని తెలిపారు. భీమిలి మండలం అన్నవరంలో 1.58 ఎకరాల మాన్సాస్ ట్రస్ట్ భూములు తన మావయ్య పేరిట ఏ విధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయో వివరించారు. రాజులతో పరిచయం వల్లే ఆ భూములు దక్కాయని చెప్పుకొచ్చినట్టుగా సమాచారం. పరుచూరి భాస్కరరావు బృందం భీమునిపట్నంలో సాగించిన భూ దందాలు, కబ్జాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా సిట్ ఎదుట రామారావు చెప్పినట్టు తెలిసింది. రుణాలు పొందేందుకు ప్రభుత్వ భూములను జిరాయితీ భూములుగా ఏ విధంగా మార్చారో కూడా రామారావు చెప్పినట్టు సమాచారం. ఏది ఏమైనా రామారావు ఇచ్చిన సమాచారంతో రెండు కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు సిట్ సిఫార్సు చేసేందుకు కసరత్తు చేస్తోంది.

నా జన్మ ధన్యం



శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో కళాకారులు



యామినీకృష్ణమూర్తికి పురస్కారాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

- విద్యాభారతి బిరుదు గ్రహీత యామినీ కృష్ణమూర్తి
- వీఎండీఏ వార్షికోత్సవాలు ప్రారంభం

విశాఖ–కల్చరల్ : విశాఖ నగరంలో తనకు జరిగిన సన్మానం మరువలేనిదని ప్రముఖ భారతీయ శాస్త్రీయ నృత్యకళాకారణి యామిని కృష్ణమూర్తి అన్నారు. విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ వార్షికోత్సవాల సందర్భంగా ఆమెకు విద్యాభారతి బిరుదు అందజేశారు. వైభవ్ జ్యూయలర్స్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి గ్రంధి మల్లికా మనోజ్ ఆమెకు స్వర్ణకంకణం తొడిగి ఘనంగా సత్కరించారు. లక్షరూపాయల నగదు, నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ సందర్భంగా యామినీకృష్ణమూర్తి మాట్లాడుతూ శాస్త్రీయ కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ (వీఎండీఏ) వార్షికోత్సవాలు కళాభారతి ఆడిటోరియంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను మద్రాస్ మ్యూజిక్ అకాడెమీ అధ్యక్షుడు మురళీ, వీఎండీఏ అధ్యక్షుడు సీఎస్ఎన్ రాజు, కార్యదర్శి రాంబాబు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో వరల్డ్ టీచర్స్ ట్రస్ట్ అధ్యక్షుడు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారతీయ శాస్త్రీయ నృత్యాలు అలరించాయి. వైభవ్ చైర్‌పర్సన్ మల్లికా మనోజ్ మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించేందుకు భవిష్యత్తులోనూ వైభవ్ సహకారం ఉంటుందన్నారు.

అంతా మొక్కుబడి..

- తూతూమంత్రంగా స్థాయీ సంఘ సమావేశాలు
- డుమ్మా కొట్టిన జిల్లా అధికారులు.. సభ్యుల ఆగ్రహం



స్థాయీ సంఘ సమావేశం

సాక్షి, విశాఖపట్నం: జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు మొక్కుబడిగా జరిగాయి. రెండు నెలలకోసారి శాఖల వారీగా సమీక్ష చేసేందుకు ఉద్దేశించిన ఈ సమావేశాలు ప్రతిసారి తూతూమంత్రంగానే జరుగుతున్నాయి. ప్రతిసారి ఒకరిద్దరు జిల్లా అధికారులు.. మిగిలిన శాఖలకు చెందిన కింద స్థాయి సిబ్బంది రావడం.. టీ, బిస్కెట్లు తీసుకొని వెళ్లిపోవడం.. ఇదే తంతుగా సాగుతోంది. పాఠం అప్పజెప్పినట్టుగా నోట్స్ చదివేయడం, సభ్యులడిగే ప్రశ్నలకు కంటితుడుపు సమాధానాలు చెప్పడం తప్ప ఏ ఒక్క సమస్యకు పరిష్కారం లభించేలా ఈ సమావేశాల్లో చర్చలు సాగడం లేదు.

ఎప్పటిలాగే ఈసారి కూడా జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీతోపాటు ఆయా కమిటీల చైర్మన్ల అధ్యక్షతన శనివారం జెడ్పీ కార్యాలయంలో సమీక్షలు జరిగాయి. ప్రతి సమావేశానికి ఒకరిద్దరు జిల్లా స్థాయీ అధికారులు మాత్రమే వచ్చారు. మెజార్టీ జిల్లా అధికారులు గైర్హాజరయ్యారు. దీంతో ఒకరిద్దరు సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని అధ్యక్షతన 2, 4 స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. ఆరోగ్యశ్రీ పథకంపై సమీక్షకు టీమ్ లీడర్ రావడం పట్ల నాలుగో స్థాయీ సంఘ సమావేశంలో మునగపాక జెడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘మీరెందుకు.. అటెండర్ వస్తే సరిపోతుందిగా.. కేబినెట్ హోదా కల్గిన జెడ్పీ చైర్‌పర్సన్ సమీక్షకు టీమ్ లీడర్‌ను పంపుతారా? ఇదే నా మర్యాద’ అంటూ మండిపడ్డారు. ఈఎన్‌టీ ఆస్పత్రి, కేజీహెచ్ సూపరింటెండెంట్‌ల స్థానంలో కింద స్థాయి సిబ్బంది రావడం పట్ల సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సమావేశాలకు రాని అధికారులకు షోకాజ్ నోటీసులు పంపాలని సభ్యులు డిమాండ్ చేశారు.

టీఎంసీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

విశాఖసిటీ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుమల మ్యూజిక్ సెంటర్(టీఎంసీ)లో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను శనివారం నిర్వహించారు. ఎల్‌జీ కంపెనీ 20వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు టీఎంసీ ఈ టెస్ట్ నిర్వహించింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు డ్యాన్స్, పెయింటింగ్, ఫ్యాన్సీ డ్రెస్, పాటల పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు టీఎంసీ మేనేజర్ రమేష్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఏరియా సేల్స్ మేనేజర్ రామకృష్ణ, టీమ్‌లీడర్ గోవింద్, టీఎంసీ స్టాఫ్ పాల్గొన్నారు.

వయోజనం... మురుగు మయం

కొన్నేళ్లుగా వయోజన విద్యపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోంది. శాఖ ఉందన్న పేరే తప్పా వయోజన విద్య ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు శూన్యమనే చెప్పకోవాలి. అందుకేనేమో.. అధికారులు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు. సీతంపేట సాయిబాబా గుడి సమీపంలో వయోజన విద్య ఉపసంచాలకుడి కార్యాలయం ఉంది. ఈ కార్యాలయం మొదటి అంతస్తులో ఉండగా.. ఆఫీస్‌కు సంబంధించిన బోర్డు రెండురోజుల కిందట గేట్‌కి సమీపంలో ఉన్న మురుగు కాల్వలో పడిపోయింది. రోజూ కార్యాలయానికి వెళుతున్న అధికారులు, సిబ్బంది బోర్డును అలాగే వదిలేయడం గమనార్హం. - విశాఖసిటీ



మురుగు కాలువలో కార్యాలయాన్ని సూచించే బోర్డు

ఫొటో : సాక్షి ఫొటో గ్రాఫర్

సెప్టెంబర్ 8 నుంచి కరాటే పోటీలు

పేర్ల నమోదు ప్రారంభం

విశాఖ స్పోర్ట్స్: జాతీయ ఓపెన్ కరాటే పోటీలను సెప్టెంబర్ 8 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. విశాఖలోని స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల క్రీడాకారుల పేర్ల నమోదుకు శనివారం కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంత్ర మొబైల్ అధినేత పేర్ల నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఫోర్త్ ఎస్ఎస్‌ఏ ఆధ్వర్యంలో ఈపోటీలు జరగనున్నాయని ఆ సంఘం ప్రతినిధి రమణమూర్తి తెలిపారు.

గ్రంథాలయాలకు గుదిబండ



జిల్లా గ్రంథాలయం

- జీవీఎంసీ నుంచే రూ.59 కోట్లు, పంచాయతీల నుంచి రూ.6.72 కోట్ల బకాయిలు
- పదేళ్లుగా వసూలు కాని వైనం
- నిలిచిన కొత్త పుస్తకాల కొనుగోలు
- కూనరిల్లుతున్న గ్రంథాలయ సంస్థ
- పట్టించుకోని విద్యాశాఖ మంత్రి 'గంటా'

సాక్షి, విశాఖపట్నం :

ఓవైపు పాలకవర్గం లేక, మరోవైపు బకాయిలు వసూలు కాక జిల్లాలోని గ్రంథాలయాల పరిస్థితి నానాటికి దిగజారిపోతోంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత జిల్లా లోనే గ్రంథాలయ సంస్థ పరిస్థితి దయనీయంగా తయారైంది. విశాఖలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గ్రేడ్–1 గ్రంథాలయాలు ఐదు, గ్రేడ్–2 ఏడు, గ్రేడ్–3కి సంబంధించి 51, గ్రామ గ్రంథాలయాలు ఎనిమిది, బుక్ డిపాజిట్ కేంద్రాలు 161 ఉన్నాయి. నగరం నడిబొడ్డున కేజీహెచ్ సమీపంలో కోట్లాది రూపాయల విలువైన భూములున్నా ఏడాదికో అద్దెభవనంలో ఇరుకు గదుల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ నెట్టుకు రావాల్సిన దుస్థితి ఏర్పడింది. మరోవైపు ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు దాటినా నేటికీ జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక వర్గమే కాదు.. చివరకు రాష్ట్ర స్థాయి గ్రంథాలయ పరిషత్ కూడా ఏర్పడలేదు. అరకొర సదుపాయాలతో అద్దె భవనాలతో నడుస్తున్న శాఖా గ్రంథాలయాల పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ఏటా ఎనిమిది శాతం గ్రంథాలయ సెస్‌ను పన్నులతో కలిసి ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్న స్థానిక సంస్థలు వాటిని గ్రంథాలయ సంస్థకు జమ చేయడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. చాలీచాలని సిబ్బందితో నెట్టుకొస్తున్న గ్రంథాలయ సంస్థకు రోజు రోజుకు రూ.కోట్లల్లో పేరుకుపోతున్న బకాయిల వసూలు గుదిబండగా మారుతోంది. కళ్లెదుటే కోట్ల ఆదాయం ఉన్నా వసూలు చేసుకునే దారి లేక గ్రంథాలయ సంస్థ రోజురోజుకు కూనరిల్లుతోంది. జిల్లాలోని స్థానిక సంస్థల నుంచి వసూలు కావాల్సిన బకాయిలు అక్షరాల రూ.66 కోట్లు. వీటిని ఏ విధంగా వసూలు చేసుకోవాలో తెలియక గ్రంథాలయ సంస్థ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

గ్రంథాలయాలకు జరగని చెల్లింపులు...

ఏటా స్థానిక సంస్థలకు వచ్చేఆదాయంలో 8 శాతం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సి ఉంటుంది. ఈవిధంగా జీవీఎంసీ నుంచి రూ.15.80 కోట్లు, పంచాయతీల నుంచి రూ.20 లక్షలు, మున్సిపాల్టీల నుంచి రూ.25 లక్షలు, ఏపీఐఐసీ నుంచి రూ.కోటి 40 లక్షల వరకు ఏటా చెల్లించాలి. ఒక్క ఏపీఐఐసీ ఒక్కటే క్రమం తప్పకుండా ప్రతి ఏటా తమ బకాయిలు చెల్లించేస్తోంది. ఇక మిగిలిన స్థానిక సంస్థలు మాత్రం చెల్లింపుల్లో మీనమేషాలు లెక్కిస్తున్నాయి.

సెస్ రూపంలో జీవీఎంసీ ఇప్పటివరకు రూ.76 కోట్లు వసూలు చేసింది. మామూలుగా ఈ మొత్తాన్ని గ్రంథాలయ సంస్థకు చెల్లించాలి. కానీ వాహనాల నిర్వహణ పేరిట 15 శాతం, సర్వీస్ టాక్స్ పేరిట 12.5 శాతం మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని గ్రంథాలయ సంస్థకు చెల్లించాలి.

గ్రంథాలయ సంస్థ సెస్ రూపంలో జీవీఎంసీ 2007–08 నుంచి 2016–17 మధ్య కాలంలో వసూలు చేసిన మొత్తం అక్షరాల రూ.76 కోట్లు. దీనిలో వెహికల్ మెయింటెన్స్, సర్వీస్ టాక్స్‌లు మినహాయించుకున్నప్పటికీ రూ.59కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది.

అదేవిధంగా జిల్లాలోని పంచాయతీల నుంచి రూ 6.72 కోట్ల బకాయిలు వసూలు కావాల్సి ఉంది. వీటిలో అత్యధికంగా మేజర్ పంచాయతీల నుంచే రావాల్సి ఉంది. జిల్లాలో 39 మేజర్ పంచా యతీల నుంచి రూ.ఐదు కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయి.

సంవత్సరం	బకాయిలు
2007–08	రూ.3.50 కోట్లు
2008–09	రూ.3.67 కోట్లు
2009–10	రూ.3.82 కోట్లు
2010–11	రూ.4.40 కోట్లు
2011–12	రూ.7.75 కోట్లు
2012–13	రూ.9 కోట్లు,
2013–14	రూ.8.78 కోట్లు
2014–15	రూ.9.56 కోట్లు
2015–16	రూ.10.95 కోట్లు
2016–17	15.80 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది.



గోపాలపట్నం లైబ్రరీలో చదువుకుంటున్న పాఠకులు

మంత్రి 'గంటా' నిర్లక్ష్యం...

సొంత జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉందని తెలిసినా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఏనాడు ఈ గ్రంథాలయ సంస్థ కోసం పట్టించుకున్న పాపాన పోలేదు. మూడేళ్లుగా రాష్ట్ర స్థాయిలో పరిషత్, జిల్లా స్థాయలో పాలకవర్గం లేకపోవడంతో జిల్లాలో ఏ ఒక్క గ్రంథాలయంలో కొత్తగా ఒక్క పుస్తకం కొన్న పాపాన పోలేదు. కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు సంబంధించిన పుస్తకాలు శాఖా గ్రంథాలయాల్లో కానరాని పరిస్థితి. గతంలో ట్రైబల్ సబ్‌ప్లాన్, ఎస్సీ సబ్‌ప్లాన్‌తో పాటు ఆర్థిక సంఘం నిధులు కూడా గ్రంథాలయ సంస్థలకు కేటాయించేవారు. నేడు ఇటు రాష్ట్రం కానీ..అటు కేంద్రం కానీ వీటి నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశాయి. సిబ్బంది జీతభత్యాలకు మినహా ఒక్క పైసా కూడా నిధులు విదల్చడం లేదు. ఒక పక్క స్థానిక సంస్థల నుంచి సెస్ వసూలు కాక..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులురాక నిర్వహణ భారంగా మారుతోంది.

ఏనుగుల జాతిని కాపాడుకోవాలి




ఏనుగుల ఎన్‌క్లోజర్ వద్ద జూ, వైశాఖి మార్గదర్శి ప్రతినిధులు

ఆరిలోవ (విశాఖ తూర్పు): ప్రపంచంలో ఏనుగుల జాతి అంతరించిపోకుండా కాపాడుకోవాలని జూ క్యూరేటర్ బి.విజయ్‌కుమార్ కోరారు. శనివారం పర్యావరణ మార్గదర్శి వైశాఖి, జూ లవర్స్ ఆధ్వర్యంలో జూలో ప్రపంచ ఏనుగుల సంరక్షణ దినోత్సవాన్ని ఏనుగుల ఎన్‌క్లోజరు వద్ద నిర్వహించారు. ఇక్కడికి పాఠశాల విద్యార్థులను తీసుకెళ్లారు. ఏనుగులు–వాటి ఆరోగ్యం, ప్రాధాన్యం గురించి జూ వైద్యుడు శ్రీనివాస్ పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న క్యూరేటర్ మాట్లాడుతూ మానవ చర్యల వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఏనుగుల సంఖ్య తగ్గిపోతుందన్నారు. వాటిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఏటా ఆగస్టు 12న వాటి సంరక్షణ దినోత్సవం జరుపుతున్నట్టు తెలిపారు. ఆసియా ఖండపు ఏనుగులు అంతరించిపోయే జాతిలో ఉన్నాయన్నారు. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచురల్ రిసోర్స్(ఐయూసీఎస్) సంస్థ చేపట్టిన సర్వేలో ఆసియా ఏనుగులు అంతరించే దశకు చేరాయని తేల్చిందన్నారు. భారతదేశంలో ఏనుగుల సంఖ్య కొద్ది కాలంలోనే సగానికి తగ్గిపోయిందని సర్వేలో వెల్లడైనట్టు వివరించారు. అడవుల నరికివేత ఏనుగుల సంఖ్య తగ్గిపోవడానికి కారణమన్నారు. కార్యక్రమంలో జూ అసిస్టెంట్ క్యూరేటర్ రాజారావు, సిబ్బంది పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ ప్రతినిధులు రాజేశ్వరి, శిరీష, ఏఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వైద్య పద్ధతులపై అవగాహన అవసరం

ఎన్టీఆర్ హెచ్‌యూ వీసీ రవిరాజు



మాట్లాడుతున్న వీసీ డాక్టర్ టి.రవిరాజు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): మానసిక వైద్యంలో వస్తున్న అధునాతన పద్ధతులపై వైద్యులు ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం వీసీ డాక్టర్ టి.రవిరాజు అన్నారు. అఖిల భారత మానసిక వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నగరంలోని నోవోటల్‌లో ఏర్పాటు చేసిన సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వైద్యంలో వస్తున్న నూతన పోకడల గురించి చర్చించేందుకు ఇలాంటి సదస్సులు దోహదపడతాయన్నారు. ఇటీవలకాలంలో చిన్న వయస్సు నుంచే మానసిక సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు అధికమవుతుందన్నారు. మన దేశంలో రెండు లక్షల మంది మానసిక రోగులకు ఒక వైద్యుడు చొప్పునే ఉన్నారని పేర్కొన్నారు. మానసిక వైద్యుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సు అధ్యక్షుడు ఎంఎస్‌వీకే రాజు మాట్లాడుతూ మానసిక వైద్యంలో వచ్చిన అధునాతన పద్దతులు, కొత్తగా వస్తున్న మానసిక సమస్యలపై చర్చించేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మానసిక సమస్యలను మందులతో అందించే చికిత్స, సైకో థెరఫీ చేసే చికిత్స గురించి సదస్సులో వివరిస్తారన్నారు. దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన మానసిక వైద్యులు హాజరయ్యారు.

ముఠా కలాసీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

జగదాంబ (విశాఖ దక్షిణ): రాష్ట్ర ప్రభుత్వం ముఠా కలాసీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విశాఖపట్నం జిల్లా ముఠా కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఆదినారాయణ, ఎం.మన్మథరావు డిమాండ్ చేశారు. శనివారం పూర్ణామార్కెట్ సమీపంలోని రామకృష్ణా జంక్షన్‌లో కలాసీల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఠా కలాసీలు ఏళ్ల తరబడి రెక్కల కష్టంపై బతుకుతున్నారన్నారు. ఆహార ఉత్పత్తులు, యంత్ర పరికరాల దిగుమతులు, ఎగుమతులు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వీరి సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. బరువులు ఎత్తినప్పుడు, దించినప్పుడు ప్రమాదాలు జరిగి దివ్యాంగులుగా మారిన వారు, ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వీరిని ఆదుకోవాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు చేపట్టినట్టే ముఠా కలాసీలకు రక్షణగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సబ్బవరం వాసి దుర్మరణం

నరసన్నపేట: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం మడపాం టోల్‌గేట్ వద్ద జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విశాఖపట్నం జిల్లా సబ్బవరానికి చెందిన సింగంపల్లి సూర్యనారాయణ (31) మృతి చెందాడు. శ్రీకాకుళం మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ వద్ద సూర్యనారాయణ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీ కోసం కారు నిలుపుదల చేయమని ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ ఆదేశించడంతో సూర్యనారాయణ కారును నిలిపాడు. అనంతరం మూత్రవిసర్జనకు రోడ్డు దాడుతుండగా నరసన్నపేట నుంచి శ్రీకాకుళం వైపు వెళుతున్న లారీ ఇతడిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని వెంటనే శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు నరసన్నపేట పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై నరసన్నపేట ఎస్‌ఐ ఎన్.లక్ష్మణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ పోటీలు నేడు

మురళీనగర్(విశాఖ ఉత్తరం): మిస్టర్ ఆంధ్రా రాష్ట్ర స్థాయి బాడీబిల్డింగ్ పోటీలు ఆదివారం నిర్వహిస్తామని నిర్వాహకుడు మను చెప్పారు. మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో సాయంత్రం 6గంటలకు పోటీలు మొదలవుతాయన్నారు. కార్యక్రమంలోఎమ్మెల్యేలు పి.విష్ణుకుమార్‌రాజు. పల్లా శ్రీనివాసరావు పాల్గొంటారని చెప్పారు.

రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్యునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజెనిస్

2. భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3. అవిశ్వాస తీర్మానంపై సభ్యులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4. 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5. దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6. ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7. 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) పైవేవీకావు

8. రాజకీయ పార్టీలు జారీ చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9. ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

10. యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

11. 'మెయిడ్ ఇన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒక సారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

12. ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

13. పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసిజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

14. కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 50 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

15. 'బఫర్ స్టేట్' అంటే..?
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

16. రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

17. ఫ్రెంచ్ భాషా పదం 'లేజాఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

18. 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రొసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫాక్టో లా

19. దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

20. 'అసైలమ్' అంటే..?
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

21. ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ -20(2) పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

22. ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

23. లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

24. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

25. ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కుంచుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

26. అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' (Aristocracy) అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

27. ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్‌క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

28. భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

29. ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాస్
2) హెన్రీ -XIV క్లాస్
3) హెన్రీ -XX క్లాస్
4) హెన్రీ -XVI క్లాస్

30. రాష్ట్రపతి అధికారమైన 'సమన్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

31. 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

32. 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

33. రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

34. ఆర్టికల్ - 123 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

35. న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) అల్ట్రా వైరస్

36. 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసిజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

37. శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

38. ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ నియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్విభజించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్పాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

39. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

40. 'ఫిలిబస్టర్' అంటే?
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

41. పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెడీటన్ 4) యాక్సెప్టెన్సీ

42. 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురేటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్‌నెస్ 4) క్లోజర్

43. 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

44. 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర (Iron curtain) ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 4) విన్‌స్టన్ చర్చిల్

45. 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

46. అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతి కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

47. 'రాజ్యాంగబద్ధతావాదా'నికి (Constitutionalism) సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైనవే

48. 'పునరాయనం' (రీకాల్) అంటే?
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

49. 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనేది ఏ రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

50. 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 4	7) 3	8) 1	9) 2	10) 1
11) 3	12) 2	13) 4	14) 2	15) 3
16) 2	17) 2	18) 1	19) 4	20) 3
21) 2	22) 2	23) 1	24) 1	25) 4
26) 1	27) 2	28) 4	29) 1	30) 3
31) 2	32) 4	33) 2	34) 2	35) 1
36) 4	37) 3	38) 2	39) 1	40) 3
41) 2	42) 2	43) 3	44) 4	45) 1
46) 4	47) 4	48) 4	49) 1	50) 3

2017 ICC Women's World Cup Winner?

N. Vijayender Reddy
Subject expert
Hyderabad

GENERAL AWARENESS

1. Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
   1) Nicola Blackwood
   2) Jill Black 3) Brenda Hale
   4) Amber Rudd
   5) Luciana Berger
2. Which country won the women's cricket world cup in July 2017?
   1) Australia 2) England
   3) India 4) South Africa
   5) New Zealand
3. The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
   1) April 27 2) May 27
   3) June 27 4) July 27
   5) August 27
4. Dorgria Kondh tribe is in the news recently. These people live in:
   1) Rajasthan 2) Jharkhand
   3) Chhattisgarh
   4) Odisha 5) West Bengal
5. Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
   1) Bhopal 2) Gandhinagar
   3) Lucknow 4) Ranchi
   5) Agra
6. Which of the following companies has acquired eBay India?
   1) Amazon 2) Future Group
   3) Flipkart 4) Abof
   5) Alibaba
7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
   1) Kolkata 2) New Delhi
   3) Chennai 4) Mumbai
   5) Ranchi
8. Which of the following became the first country in the world to ban metals mining recently?
   1) Cuba 2) Honduras
   3) Bahamas 4) El Salvador
   5) Venezuela
9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
   1) USA 2) Germany
   3) Italy 4) France
   5) Canada
10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
    1) Pratibha Ray
    2) Pranab Mukharjee
    3) P. Chidambaram
    4) M. Veerappa Moily
    5) None of these
11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
    1) Jharkhand 2) Chhattisgarh
    3) Haryana
    4) Madhya Pradesh
    5) Rajasthan
12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
    1) Jim Corbett 2) Kanha
    3) Sariska 4) Ranthambore
    5) Bandipur
13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
    1) Tamil Nadu 2) Assam
    3) Gujarat 4) Karnataka
    5) Kerala
14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
    1) Lamitye 2) Ekuverin
    3) Maitri
    4) Nomadic Elephant
    5) Prabal Dostyk
15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
    1) Haryana 2) West Bengal
    3) Uttar Pradesh
    4) Rajasthan 5) Gujarat
16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
    1) Anupam Kher
    2) Ajay Devgan
    3) Shah Rukh Khan
    4) Akshay Kumar
    5) Amitabh Bachchan
17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
    1) Jharkhand 2) Bihar
    3) Odisha 4) Uttar Pradesh
    5) Punjab
18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
    1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
    3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
    5) Rs. 2000 Cr.
19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
    1) Payments Banks
    2) Small Finance Banks
    3) Public Sector Banks
    4) Private Sector Banks
    5) None of these
20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
    1) Chhattisgarh 2) Jharkhand
    3) Madhya Pradesh
    4) Bihar 5) Odisha



BANK
POs, Clerks
&
Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
    1) Green Nobel Prize
    2) Science Nobel Prize
    3) Alternative Nobel Prize
    4) Junior Nobel Prize
    5) Jewish Nobel Prize
22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
    1) V.K. Cherian 2) Sheela Reddy
    3) Douglas Murray
    4) Harris Khalique
    5) None of these
23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
    1) Jakarta 2) Singapore
    3) Dhaka 4) Tokyo
    5) Beijing
24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
    1) Anil Singhvi
    2) Subodh Bhargava
    3) Bhavish Aggarwal
    4) S.N. Subrahmanyan
    5) None of these
25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
    1) Navarang Saini
    2) Ranjit Rae
    3) Rajiv Kumar Chander
    4) Manjeev Singh Puri
    5) None of these
26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
    1) Portuguese 2) Russian
    3) Spanish 4) Arabic
    5) German
27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
    1) Assam
    2) Jammu & Kashmir
    3) Bihar 4) Odisha
    5) West Bengal
28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
    1) Shanghai 2) New Delhi
    3) Mumbai 4) Beijing
    5) Kolkata
29. Which of the following countries is not a member of BASIC?
    1) Brazil 2) Australia
    3) India 4) China
    5) South Africa
30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
    1) Mumbai 2) Patna
    3) Noida 4) Chennai
    5) Hyderabad
31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
    1) Cyprus 2) Greece
    3) Lebanon 4) Malta
    5) Israel
32. Yerevan is in the news recently. It is the capital of:
    1) Belarus 2) Armenia
    3) Ukraine 4) Georgia
    5) Latvia
33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
    1) Sanath Jayasuriya
    2) Kumar Sangakkara
    3) Muttiah Muralitharan
    4) Mahela Jayawardene
    5) Aravinda de Silva
34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
    1) Viswanathan Anand
    2) Magnus Carlsen
    3) Vladimir Kramnik
    4) Hikaru Nakamura
    5) None of these
35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
    1) Iran 2) Turkey
    3) Egypt 4) Indonesia
    5) Brunei
36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
    1) Mark Hodgkinson
    2) William Skidelsky
    3) David Foster Wallace
    4) Chris Bowers
    5) Brad Gilbert
37. Who among the following has created an app named "100 MB"?
    1) Sania Mirza
    2) Sachin Tendulkar
    3) P.V. Sindhu 4) P. Gopichand
    5) Leander Paes
38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
    1) Lin Dan 2) Lee Chong Wei
    3) Chen Hung-ling
    4) Kidambi Srikanth
    5) None of these
39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
    1) P.V. Sindhu
    2) Carolina Marin
    3) Tai Tzu Ying
    4) Jinhua Tang
    5) None of these
40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
    1) Lewis Hamilton
    2) Sebastian Vettel
    3) Max Verstappen
    4) Daniel Ricciardo
    5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





కనుక్కోండి

కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.



ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



నాన్నా చెప్పవా?

శిలాజాలు ఎలా రూపొందుతాయి?


డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా



లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండం లోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాతృ జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

కనుక్కోండి జవాబు: 3

కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.



గుర్తించండి

కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft
palm
jewel
shovel
ginger
oyster
necklace
elephant


d	q	s	m	l	a	p	w	z
e	r	h	z	i	r	l	t	s
c	i	o	l	c	e	j	n	w
a	t	v	e	o	g	s	a	o
l	f	e	w	t	n	h	h	i
k	a	l	e	n	i	z	p	q
c	r	l	j	s	g	b	e	y
e	o	y	s	t	e	r	l	z
n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?


1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది



అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య 50,000



చుక్కలు కలపండి.. రంగులు వేయండి



జోరు వాన


వెలంపేట రోడ్డులో నిలిచిన నీరు



ఎంత వర్షంపడినా.. ఇంటికెళ్లాల్సిందే

జోరువానతో నగరం తడిసి ముద్దయింది. మూడు రోజులుగా మండుతున్న ఎండతో విలవిల్లాడిన విశాఖ వాసులు శనివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంతో ఉపశమనం పొందారు. అల్పపీడన ద్రోణి ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వర్షం కురవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కొన్ని ప్రధాన రహదారుల్లో వరదనీరు నిలిచిపోయింది. వాహన చోదకులు నానా యాతన పడ్డారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) హెచ్చరించింది.

విశాఖ సిటీ


చిరుజల్లులు


వర్షంలో తడుస్తూ వెళ్తున్న మహిళ


కారుమబ్బుల కారణంగా పగలే వెలుగులు

ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్


అశీల్ మెట్ట, జైల్‌రోడ్డులో నిలిచిన వరదనీరు



వుడా చిల్డ్రన్ ఎరీనా ప్రాంతంలో కురుస్తున్న వర్షం

కృష్ణభక్తి సాగరం

శ్రీకృష్ణుడు.. జగన్నాథుడు.. లీలామానుష రూపుడు.. గీతాకారుడు.. సాక్షాత్తూ శ్రీమన్నారాయణుడు. అయినా సరే అతడు అల్లరి కృష్ణుడు.. కొండంత దేవుడే అయినా అమ్మ ప్రేమ కోసం మానవ రూపంలో దేవకీ నందనుడిగా అవతరించి యశోదా తనయుడిగా సంచరించి కొంటె కిట్టయ్యగా ఆటపాటలతో రేపల్లెను అలరించాడు. వేణుగానంతో మురిపించాడు. ఇది యుగాల నాటి మధుర గాథే అయినా, నేటికీ ప్రతి కృష్ణాష్టమికీ కృష్ణుడు ప్రతి నట్టింటా నడయాడతాడు. వాడవాడలా జరిగే వేడుకల్లో కొంటె కృష్ణుడు తళుక్కుమంటూనే ఉంటాడు. కృష్ణభక్తికి అంకితమైన ఇస్కాన్ విశాఖలో సాగర తీరాన నిర్వహించే వైభవోపేత కార్యక్రమాలలో ఆ బాల గోపాలుడు కేరింతలు కొట్టి మన కైమోడ్పులు అందుకుంటూనే ఉంటాడు.

సాగర్‌నగర్(విశాఖ తూర్పు) :

బాలగోపాల లీలా తరంగానికి విశాఖ సాగరతీరం మరోసారి సిద్ధమవుతోంది. ఏటా నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కోసం విశాఖ ఆత్రంగా ఎదురుచూస్తోంది. ఇస్కాన్ నేతృత్వంలో అంగరంగ వైభవంగా ఆదివారం ప్రారంభం కానున్న కార్యక్రమాల కోసం వేదిక సిద్ధమైంది. శ్రీకృష్ణ లీలామృత వర్షంలో తేలియాడడానికి ఈ ప్రాంగణం సమాయత్తమైంది. మూడు రోజుల పాటు ఈ ప్రాంగణంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనడానికి భక్తకోటి ఉత్సాహంగా నిరీక్షిస్తోంది. నగరం నలుమూలల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలి వచ్చే భక్తజనం కోసం కనువిందుగా ఈ ప్రాంతం అలంకృతమైంది. కృష్ణతత్వాన్ని ప్రచారం చేయడానికి అంకితమైన నేహాదాస్ నేతృత్వంలో ఆధ్యాత్మిక ప్రవచనాల, ప్రబోధాలతో సాగరతీరం పరవశించనుంది. ఇవి కాక ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించబోతున్నాయి.


రాధా మానస చోరుడు.. జగతికి ఆరాధ్యుడు


ఓంకార నామ స్మరణం ఊరేగింపులో భక్తులతో నేహాదాస్

ఆధ్యాత్మిక మణిహారం ఇస్కాన్ మందిరం



అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం రూ. 100 కోట్లతో నగరంలో సాగరతీరాన అద్భుత ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, పలు విశిష్టతలతో రూపుదిద్దుకుంటున్న ఈ ఆలయం మరో ఏడాదిలో అందుబాటులోకి రానుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆలయం రూపుదిద్దుకోనుంది.

ఇవీ కార్యక్రమాలు

ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీకృష్ణుని దర్శనం, 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ, సాయంత్రం 6 నుంచి 7గంటల వరకు సాంస్కృతిక పోటీలు, ఎనిమిదిన్నర వరకు అభిషేకం, 9.00 గంటలకు ఊయల సేవ, అనంతరం ప్రసాద సమర్పణ ఉంటాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మాధవ్ పాల్గొంటారు.

–నేహాదాస్

ఆధ్యాత్మిక, సేవా పరిమళాలు

అంతర్జాతీయ కృష్ణ తత్వ సమాఖ్య (ఇస్కాన్) దశాబ్దాల పర్యంతం దేశవిదేశాలలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. కృష్ణతత్వాన్ని ప్రబోధించడం ప్రధాన లక్ష్యంగా పనిచేసే ఈ సంస్థ ఆధ్యాత్మిక భావనా స్రవంతి ఉప్పొంగేలా దీక్ష వహిస్తోంది. వేల మంది సేవకులతో భక్తి భావాన్ని ప్రచారం చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించిన ఇస్కాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో పదివేల దేవాలయాలున్నాయి. రెండున్నర లక్షలకు పైగా అంకితభావం గల సేవకులున్నారు. విశాఖ కేంద్రంగా సాగరతీరంలో ఏర్పాటైన ఇస్కాన్ నగరశాఖ ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఇస్కాన్ ఆధ్వర్యంలో వేలాది మంది అభాగ్యులు, విద్యార్థులు, అనాథ బాలలకు భోజన వసతిని కల్పిస్తున్నారు. ఫుడ్ రిలీఫ్ ఫౌండేషన్ పేరుతో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఈ సంస్థ నిర్వహిస్తోంది.

ఆటో షో సూపర్

- సాక్షి మెగా ఆటో షో ప్రారంభించిన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్
- వినియోగదారులను ఆకట్టుకున్న ప్రదర్శన
- నేడూ కొనసాగింపు
- అందుబాటులో సరికొత్త మోడల్స్

బైక్‌ల మధ్య మహిళ



నిస్సాన్ రెడీ గో కారును మార్కెట్లోకి విడుదల చేస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్, సాక్షి బ్యూరోచీఫ్ జి.ఉమాకాంత్

సాక్షి మెగా ఆటోషోలోని స్టాల్స్‌లో కొలువుదీరిన వాహనాలు


విశాఖ సిటీ/పెదవాల్తేరు(విశాఖతూర్పు):

వరుసగా నాలుగో ఏడాది 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆటో షో వాహన ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ద్విచక్ర వాహనాల నుంచి కార్ల వరకూ నగరంలోని ప్రముఖ షోరూంలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి వినియోగదారులకు లేటెస్ట్ మోడళ్లను చేరువ చేస్తున్న 'సాక్షి' మెగా ఆటో షోను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఎంవీపీ కాలనీ వుడా గ్రౌండ్స్‌లో ఈ మెగా షో నిర్వహిస్తున్నారు. కేవలం వాహనాల ప్రదర్శనే కాకుండా ఇంటిల్లిపాదినీ అలరించే సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులకు ప్రత్యేక కార్యక్రమాలతో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ షోగా అలరిస్తోంది. ఈ షో ఆదివారం కూడా నగర ప్రజలకు కనువిందు చేయనుంది. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన 24 కార్లు, ఆటోలు, బైక్‌ల షోరూంలను కలెక్టర్ సందర్శించారు. ప్రతి షోరూంలో ఉన్న నూతన మోడళ్ల వివరాలను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అడిగి తెలుసుకున్నారు. కొన్ని కార్లు, బైక్‌లను ఆయన టెస్ట్ డ్రైవ్ చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్ మాట్లాడుతూ స్మార్ట్ విశాఖలో అన్ని రకాల వాహనాలు ఇలా ఒకే చోట కొలువుదీరడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. వాహన ప్రియులకు ఇదొక సువర్ణావకాశమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాక్షి రీజనల్ మేనేజర్ సి.అరుణ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్లు పానకాల రావు, గోపీకృష్ణ, సాక్షి బ్యూరో చీఫ్ ఉమాకాంత్, స్టాఫ్ రిపోర్టర్ పీవీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సాన్ రెడీగో కారును కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ విశాఖ మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం అదే కారును టెస్ట్ డ్రైవ్ చేశారు.


యమహా ఎఫ్‌జెడ్ బైక్‌ను నడుపుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

కాలం విలువ తెలిసే వారికి ఉపయోగం

ప్రతి ఒక్కరూ నగర జీవనంలో బిజీబిజీగా గడుపుతున్నారు. కారు లేదా బైక్ కొనుగోలు చెయ్యాలంటే పది మోడల్స్ చూడాలి. నచ్చిన కలర్, మోడల్ కుదరాలంటే 10 షోరూంలైనా తిరగాల్సి ఉంటుంది. కానీ నేటి కాలంలో ఇదెంతో వ్యయప్రయాసే అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే కాలం చాలా విలువైంది. దీనికి తోడు ఈ రోజు ఒక మోడల్ ఎంపిక చేస్తే సాయంత్రానికి కొత్త మోడల్ లాంచ్ అవుతోంది. దీని వల్ల ఏది కొనాలనే విషయంపై సందిగ్ధం అలముకుంటుంది. అలాంటి వారికి 'సాక్షి' ఏర్పాటు చేసిన మెగా ఆటో షో ఎంతో ఉపయోగపడుతుంది. 24 షోరూంలు ఒకే చోట కొలువుదీరడమంటే ఆషామాషీ కాదు. ఇలాంటి మెగా ఆటో షోలు మరిన్ని ఏర్పాటు చెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

– ప్రవీణ్‌కుమార్ ,కలెక్టర్

గంటల వ్యవధిలో రుణం మంజూరు



నచ్చినకారు ఎంపిక చేసుకోవడమే తరువాయి. దానికి కావాల్సి రుణం మా బ్యాంకు నుంచి గంటల వ్యవధిలోనే మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. అతి తక్కువ వడ్డీతో రుణం, వినియోగదారుల సౌలభ్యం కోసం ఆటోషోలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. ఆసక్తిగల వారు స్టాల్‌లో వివరాలు తెలుసుకోవచ్చు.

–రామకృష్ణ, ఆంధ్రాబ్యాంకు, ఎంవీపీ బ్రాంచ్ మేనేజర్

జయభేరి మారుతిలో రూ.60వేళ రాయితీ



సాక్షి ఆటోషోలో ప్రత్యేకంగా వినియోగదారులకు రూ.60వేల వరకు రాయితీ కల్పిస్తున్నాం. రూ.3లక్షల నుంచి కారు ధరలతో అమ్మకం చేస్తున్నాం. మంచి రాయితీలను వేగ్నార్, ఆల్టో కార్లతోపాటు, ఆటోగేర్ కార్లు కె.10, వేగ్నార్‌లకు రాయితీలు అందుబాటులో వున్నాయి. – సన్నీ, జనరల్ మేనేజర్

హోండాకార్లపై గొప్ప తగ్గింపులు



ఆటో షోలో కొనుగోలు చేసే కార్లపై ప్రత్యేక తగ్గింపు అందుబాటులో వున్నాయి. వీటిలో బ్రియో కారుపై రూ.21,200లు, బీఆర్‌వీపై లక్ష, అమేజ్ కారుపై రూ.50వేలు, జాజ్‌కారుపై రూ.42లేవు తగ్గింపు ఉందన్నారు.

– జహీర్, సుందరం హోండా ప్రతినిధి

మ్యాంగో హుండాయ్‌లో ఇండిపెండెన్స్‌డే ఆఫర్లు



స్వాతంత్రదినోత్సవ సందర్భంగా మ్యాంగో హుండాయ్‌లో గొప్పతగ్గింపులు అందిస్తున్నాం. ఇయాన్, సెంటఫే కార్లపై రూ.2.50 లక్షల వరకు తగ్గింపు ఉంది. అలాగే ప్రభుత్వద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులకు ప్రత్యేక రాయితీలు అందిస్తున్నాం. స్పాట్‌లో ఫైనాన్స్‌తోపాటు, కార్ల డెలివరీ సదుపాయం ఉంది.

– కుమార్‌రాజా, జనరల్ మేనేజర్

టయోటా కార్లపై రూ.30వేలు తగ్గింపు



టయోటా కార్లపై ఆటోషోలో గొప్ప తగ్గింపు అవకాశం కల్పించాం. ఈ ఆఫర్ అప్‌టూ రూ.30 వేలు వరకు వర్తింపు ఉంటుంది. అలాగే ట్యాక్సీ కార్లకు ఎక్స్ షోరూం ధరపై 100శాతం ఫైనాన్స్ అందిస్తున్నాం. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

– ఎన్.ఎం.సూర్య, లీలాకృష్ణ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్)

బజాజ్ మాక్సిమా ఆటో కొనుగోలుపై బహుమతులు



అతి తక్కువ డౌన్ పేమెంట్‌తో.. ఆటోకొనుగోలుపై ఆఫర్న్నాయి. అతితక్కువ డౌన్‌పేమెంట్ రూ.27వేలు చెల్లిస్తే చాలు. ప్రతి కొనుగోలుపై గోల్డ్‌కాయిన్‌తోపాటు ఫస్ట్ సర్వీసింగ్ ఉచితంగా అందిస్తున్నాం.

– లలిత్ వంశీ, బజాజ్ జనరల్ మేనేజర్

వరుణ్ నెక్సాలో ఉద్యోగులకు రాయితీ



వరుణ్‌నెక్సాలో కార్ల కొనుగోలపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గొప్ప రాయితీని కల్పిస్తున్నాం. ఎస్‌క్రాస్, సియాజ్ కార్లపై ప్రత్యేక తగ్గింపు ఈ ఆటోషోలు అందుబాటులో ఉంది.

– శ్రీకాంత్, జనరల్ మేనేజర్


విజేతకు గిఫ్ట్ ఓచర్ అందజేస్తున్న లక్ష్మీ హుండయ్ ఆపరేషన్ హెడ్ ప్రసాద్‌బాబు

గంట కో గిఫ్ట్

సందర్శకులను ఉత్సాహపరిచేందుకు సాక్షి ఆటో షోలో గంటకో గిఫ్ట్ అందించారు. దీనికోసం సందర్శకులకు ఎంవీఆర్ ఫిల్ అండ్ డ్రాప్ బాక్స్‌లో సందర్శకులు వేసిన వాటిని డ్రా తీశారు. ఈ డ్రాలో విజేతకు గిఫ్ట్ వోచర్‌ను లక్ష్మీ హుండాయ్ ఆపరేషన్ హెడ్ ప్రసాద్‌బాబు అందించారు. ఈకార్యక్రమానికి వ్యాఖ్యతగా వీటీమ్ ఎండీ వీరుమామా వ్యవహించారు.

సరికొత్త ఆఫర్లు.. న్యూ మోడల్స్

తొలిరోజు శనివారం ఆటో షోకు విశేష స్పందన లభించడంతో ప్రముఖ కంపెనీల డీలర్లు, షోరూం అధినేతలు వాహన కొనుగోలుదారులకు మంచి ఆఫర్లు ప్రకటించారు. కొత్త స్కూటర్లతో పాటు 120 నుంచి 700 సీసీ సామర్థ్యం ఉన్న బైక్‌లు, స్పోర్ట్స్ బైక్‌లు అదేవిధంగా మార్కెట్లోకి కొత్తగా విడుదలైన కార్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొత్త మోడళ్ల కార్లకు టెస్ట్ డ్రైవ్ సదుపాయం కల్పించడంతో వాహన ప్రియులు వాటిని స్వతహాగా డ్రైవ్ చేసి కొత్త అనుభూతి పొందారు. ఈ ఆటో షోలో నగరంలోని ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీలు పాల్గొన్నాయి. కంటిపూడి నిస్సాన్, శ్రీ శ్రీనివాసా యమహా, వరుణ్‌మోటార్స్, నెక్సా వరుణ్ మోటార్స్, లక్ష్మి హుండాయ్, జయభేరీ మారుతీ, జయభేరీ నెక్సా, రెనాల్ట్ వైజాగ్, మ్యాంగో హుండాయ్, వరుణ్‌బజాజ్, శ్రీ శివ శంకర హీరో, నియోన్ మోటార్స్, ఆటోమోటివ్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్, శివశంకర మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆలివ్ టీవీఎస్, హోండా విశాఖపట్నం, విష్ణు హోండా, స్కొడా మహావీర్ గ్రూప్‌ల సరికొత్త మోడల్స్‌ను 24 స్టాల్స్‌లో ఏర్పాటు చేశాయి.


ఆంధ్రా బ్యాంక్ డీజీఎంతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్


మోపెడ్‌ను పరిశీలిస్తున్న వాహనదారులు